తెలంగాణ రాష్ట్ర విద్యామండలి

ఇంటర్మీడియట్

ద్వితీయ సంవత్సరం

# వాణిజ్య శాస్త్రం-II






## ప్రాథమిక అభ్యసన దీపిక

(Basic Learning Material)

విద్యా సంవత్సరం: 2021-2022

తెలంగాణ రాష్ట్ర విద్యామండలి
ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం

# కామర్స్ & అకౌంటెన్సీ

## రెండవ సంవత్సరం

(తెలుగు మీడియం)

## ప్రాథమిక అభ్యసన దీపిక
## (BASIC LEARNING MATERIAL)

విద్యా సంవత్సరం
**2021-2022**

## Coordinating Committee

**Sri Syed Omer Jaleel,** IAS
Commissioner, Intermediate Education &
Secretary, Telangana State Board of Intermediate Education
Hyderabad

**Dr. Md. Abdul Khaliq**
Controller of Examinations
Telangana State Board of Intermediate Education

## Educational Research and Training Wing

**Ramana Rao Vudithyala**
Reader

**Mahendar Kumar Taduri**
Assistant Professor

**Vasundhara Devi Kanjarla**
Assistant Professor

## Learning Material Contributors

**M. Sunitha**
Principal, Govt. Jr. College (Girls),
Sangareddy, Sangareddy Dist.

**M. Krishna Rao**
JL in Commerce, Govt. Jr. College,
B.H.E.L, R.R. Dist.

**Y. Ravinder**
JL in Commerce, Govt. Jr. College,
Hayath Nagar, R.R. Dist.

**B. Saidulu**
JL in Commerce, Govt. Jr. College,
Yacharam, R. R. Dist.

**V. Sreekanth**
JL in Commerce, Govt. Jr. College,
Shadnagar, R.R. Dist.

# ప్రవేశిక

సమస్త ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తూ ఉన్న కరోనా మహమ్మారి మన జీవితంలోని ప్రతి రంగాన్ని ప్రభావితం చేసింది. విద్యారంగం కూడా దానికి అతీతమేమీ కాదు. భౌతికంగా తరగతులను పూర్తిగా నిర్వహించడానికి వీలుకాని పరిస్థితుల్లో, తెలంగాణా ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యాశాఖ దూరదర్శన్ పాఠాల ద్వారా విద్యను మారుమూల ప్రాంతాలకు సైతం అందించింది. కరోనా మహమ్మారి వల్ల తలెత్తిన ఈ సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యాశాఖ బోధనకూ మరియు పరీక్షలకూ కేవలం 70% సిలబస్ ను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం ద్వారా విద్యార్థులపై పాఠ్యప్రణాళికా భారాన్ని తగ్గించింది. విద్యార్థుల సౌకర్యార్థం వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాలలో గణనీయంగా ఛాయిస్‌ను పెంచింది.

విద్యార్థులు పరీక్షల భయాన్ని, ఒత్తిడిని తట్టుకుని ఇంత తక్కువ సమయంలో వార్షిక పరీక్షలకు విజయవంతంగా ఎదుర్కోవడానికి తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా శాఖ "ప్రాథమిక అభ్యసన దీపిక" (Basic Learning Material) ను రూపొందించింది. ఇది విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనే ఒక కరదీపికగా పనిచేస్తుంది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ అభ్యసన దీపిక సమగ్రమైనది కాదు. అదెంత మాత్రమూ పాఠ్య పుస్తకానికి ప్రత్యామ్నాయం కాదు. నిజం చెప్పాలంటే ఇది విద్యార్థులు తమ వార్షిక పరీక్షలలో రాయాల్సిన సమాధానాలలోని అత్యావశ్యకమైన సోపానాలను అందించి వాటి ఆధారంగా తమ తమ సమాధానాలను మరింత మెరుగ్గా మార్చుకోవడానికి తోడ్పడుతుంది. మీరు మీ పాఠ్య పుస్తకాలను క్షుణ్ణంగా చదివిన తర్వాత ఈ అభ్యసన దీపికను చదివితే అప్పుడది పాఠ్య పుస్తకాల నుండి, ఉపాధ్యాయుల నుండి మీరు నేర్చుకున్న భావనలను, విషయాలను బలోపేతం చేయడంలో తోడ్పడుతుంది. అతి తక్కువ వ్యవధిలో ఈ అభ్యసన దీపికను మీ ముందుంచడంలో అహర్నిశలూ శ్రమించిన ERTW బృందాన్ని, విషయ నిపుణుల బృందాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

ఈ అభ్యసన దీపికను మరింత సుసంపన్నం చేయడంలోనూ, ఏ అంశంలోనైనా ఒక్క లోపం కూడా లేకుండా ఈ దీపికను తీర్చిదిద్దడంలోను విద్యావ్యవస్థతో ముడిపడివున్న అందరి నుండీ సూచనలను, సలహాలను కోరుకొంటున్నాను.

ఈ అభ్యసన దీపికల్ని మన వెబ్‌సైట్ www.tsbie.cgg.gov.in ద్వారా పొందవచ్చు.

**కమీషనర్ & సెక్రెటరీ**

ఇంటర్మీడియట్ విద్యాశాఖ, తెలంగాణ

# CONTENTS

## కామర్స్


| | | |
|---|---|---|
| అధ్యాయం - 1 | ద్రవ్య మార్కెట్ - స్టాక్ ఎక్ఛేంజ్ | **1-6** |
| అధ్యాయం - 2 | వ్యాపార సేవలు | **7-11** |
| అధ్యాయం - 3 | ఎంట్రప్రెన్యూర్‌షిప్ | **12-16** |
| అధ్యాయం - 4 | అంతర్గత వర్తకం - అంతర్జాతీయ వర్తకం | **17-19** |
| అధ్యాయం - 5 | నిర్వహణ సూత్రాలు | **20-22** |


## అకౌంటెన్సీ


| | | |
|---|---|---|
| అధ్యాయం - 1 | తరుగుదల | **23-25** |
| అధ్యాయం - 2 | కన్‌సైన్‌మెంట్ ఖాతాలు | **26-30** |
| అధ్యాయం - 3 | లాభాపేక్ష లేని సంస్థల ఖాతాలు | **31-36** |
| అధ్యాయం - 4 | భాగస్తుని ప్రవేశం | **37-44** |
| అధ్యాయం - 5 | కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ లక్షణాలు | **45-47** |

అధ్యాయం **1**

# ద్రవ్య మార్కెట్ - స్టాక్ ఎక్ఛేంజ్

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. విత్త మార్కెట్ అనగానేమి?**

జ. ద్రవ్యపరమైన ఆస్తులను సృష్టించి, మళ్ళింపుచేసే మార్కెట్‌ను విత్తమార్కెట్‌గా నిర్వచించవచ్చు.

**2. ద్రవ్య మార్కెట్ అనగానేమి?**

జ. ద్రవ్య మార్కెట్ అంటే అధిక ద్రవ్యత్వం కలిగిన స్వల్పకాలిక పరపతి సాధనాలతో పార్టీల మధ్యవర్తకం జరిపే పరపతి మార్కెట్.

**3. మూలధన మార్కెట్ అనగానేమి?**

జ. సెక్యూరిటీలను అమ్మడం ద్వారా వ్యాపార సంస్థలకు దీర్ఘకాలిక నిధులను సమకూర్చే మార్కెట్‌ను మూలధన మార్కెట్‌గా గుర్తిస్తారు.

**4. ప్రాథమిక మార్కెట్ అనగానేమి?**

జ. కొత్తగా జారీచేయబడ్డ సెక్యూరిటీలను కొనుగోళ్ళు జరుపుతుంది.

**5. ద్వితీయ మార్కెట్ అనగానేమి?**

జ. ప్రాథమిక మార్కెట్‌లో ముందుగానే జారీచేయబడిన సెక్యూరిటీలు కొనుగోలు, అమ్మకాలతో ద్వితీయ మార్కెట్‌కు సంబంధం ఉంటుంది.

**6. వ్యాపార విత్తం అనగానేమి?**

జ. వ్యాపార స్థాపనకు మరియు రోజువారి కార్యకలాపాలు జరపటానికి అవసరమయ్యే నిధులను వ్యాపార విత్తం అని అంటారు.

**7. ఉత్పన్నాలు (derivatives) అనగానేమి?**

జ. ఉత్పన్నం అనేది ఒక ఉత్పత్తి ఒప్పందం. దీని విలువ ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ప్రాథమిక వేరియబుల్స్ యొక్క విలువ నుండి తీసుకోబడింది. దీనిని బేస్ అని అంటారు. ఉదా: పెరుగు – ఉత్పన్నం, పాలు – బేస్

**8. ఉత్పన్నాలలో ఆప్షన్ అనగానేమి?**

జ. ఒక నిర్దిష్ట ఆస్తి యొక్క నిర్దిష్ట పరిమాణం కొనుగోలు లేదా అమ్మకం చేయడానికి ముందే కుదుర్చుకున్న నిర్ధారించిన ధరను భవిష్యత్తు తేదీన చేసుకున్న ఒప్పందం.

**9. మ్యూచువల్ ఫండ్స్ అనగానేమి?**

జ. మ్యూచువల్ ఫండ్ అనేది ఒక ఆర్థిక సేవాసంస్థ. ఇది ఒక సాధారణ ఆర్థిక లక్ష్యాన్ని పంచుకునే అనేకమంది పెట్టుబడిదారుల పొదుపును సేకరణ చేస్తుంది.

**10. స్టాక్ ఎక్ఛేంజ్ అనగానేమి?**

జ. ఇంతకుముందే జారీచేసిన సెక్యూరిటీలను అమ్మడం, కొనడం లాంటి కార్యకలాపాలు జరిపే వ్యవస్థీకృతమైన సెకండరీ మార్కెట్.

**11. స్టాక్ బ్రోకర్ అనగానెవరు?**

జ. స్టాక్ బ్రోకర్ తన ఖాతాదారుల తరపున స్టాక్స్ మరియు ఇతర సెక్యూరిటీల కోసం కొనుగోలు మరియు అమ్మకం ఆర్డర్లను ప్రాసెస్ చేసే నిపుణుడు.

**12. లేమ్‌డక్ అనగా ఎవరు?**

జ. తమ దగ్గరలేని సెక్యూరిటీలను అమ్మడానికి ఒప్పందం కుదుర్చుకుని వాటిని నెరవేర్చడానికి తక్కువ ధరలకు సెక్యూరిటీలు లభించక అవస్థలు పడే బేర్‌లను 'లేమ్‌డక్స్' అంటారు.

**13. స్టాగ్ అనగా ఎవరు?**

జ. ఈ స్పెక్యులేటర్లు చాలా జాగ్రత్తగా వ్యవహరించే స్పెక్యులేటర్లు. ఒక కొత్త కంపెనీ వాటాలను జారీ చేసినపుడు ఈ స్పెక్యులేటర్లు అధిక మొత్తంలో దరఖాస్తు రుసుము చెల్లించి పెద్ద మొత్తంలో వాటాల కోసం దరఖాస్తు చేస్తారు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. దేశీయ బ్యాంకర్లు, వడ్డీ వ్యాపారుల మధ్యగల వ్యత్యాసాలను వివరించండి.**

జ.

| దేశీయ బ్యాంకర్లు | వడ్డీ వ్యాపారులు |
|---|---|
| 1. దేశీయ బ్యాంకర్లు వర్తక వాణిజ్య అవసరాలకు రుణాలు ఇస్తాయి. | 1. వడ్డీ వ్యాపారస్తులు వినియోగ అవసరాలకు రుణాలను ఇస్తున్నారు. |
| 2. దేశీయ బ్యాంకర్లు వసూలుచేసే వడ్డీ, వడ్డీ వ్యాపారస్తులు కంటే తక్కువగా ఉంటుంది. | 2. వీరు దేశీయ బ్యాంకర్లకంటే ఎక్కువ వడ్డీని వసూలు చేస్తారు. |
| 3. సాధారణంగా వడ్డీరేటును ముందుగానే నిర్ణయిస్తాయి. | 3. అవసరాలను బట్టి వడ్డీరేట్లను నిర్ణయిస్తారు. |
| 4. దేశీయ బ్యాంకర్లు తాము ఇచ్చే రుణాలకు తగిన హామీని ఉంచవలసిందిగా కోరుతాయి. | 4. వడ్డీ వ్యాపారస్తులు ఎలాంటి హామీల కోసం నిర్బంధించరు. |

**2. ప్రాథమిక మార్కెట్, ద్వితీయ మార్కెట్ మధ్యగల వ్యత్యాసాలను వివరించండి.**

జ.

| ప్రాథమిక మార్కెట్ | ద్వితీయ మార్కెట్ |
|---|---|
| 1. కొత్తగా జారీచేయబడిన వాటాల కొనుగోళ్ళు జరుపుతుంది. | 1. ఒకసారి కొనుగోలు చేయబడిన వాటాలను మరల మార్కెట్ చేయడం జరుపుతుంది. |
| 2. దీనిద్వారా కంపెనీ తన సెక్యూరిటీలను నేరుగా గాని, మధ్యవర్తుల ద్వారా గాని పెట్టుబడిదారులకు అమ్మగలదు. | 2. సెక్యూరిటీదారులు తమ సెక్యూరిటీలను వినిమయం చేయడంలో తోడ్పడుతుంది. |
| 3. పెట్టుబడిని అభివృద్ధి చేయడంలో నేరుగా సంబంధం కలిగి ఉంటుంది. | 3. పెట్టుబడిని అభివృద్ధి చేయడంలో పరోక్షంగా సంబంధం కలిగి ఉంటుంది. |
| 4. సెక్యూరిటీల కొనుగోలు వ్యవహారాలు మాత్రమే జరుగుతాయి. | 4. సెక్యూరిటీల కొనుగోలు, అమ్మకాలు రెండు జరుగుతాయి. |
| 5. కంపెనీ నిర్వాహకులు సెక్యూరిటీ ధరలను నిర్ణయిస్తాయి. | 5. సెక్యూరిటీల ధర వాటి యొక్క సప్లయ్, డిమాండ్ లను బట్టి నిర్ణయించబడతాయి. |
| 6. సెక్యూరిటీ వ్యవహారాలు జరపడానికి నిర్ణీత ప్రదేశం లేదు. | 6. నిర్ణీత ప్రదేశాలలో సెక్యూరిటీలకు సంబంధించిన వ్యవహారాలు జరుగుతాయి. |

**3. సెక్యూరిటీలను జాబితాలో చేర్చడానికి పాటించవలసిన విధానక్రమం ఏమిటో తెలపండి**

జ. స్టాక్ ఎక్ఛేంజ్‌లో సెక్యూరిటీలను జాబితాలో చేర్చాలంటే, దరఖాస్తు చేసుకునే కంపెనీలు కనీసం రూ. 3 కోట్లు జారీ మూలధనం కలిగివుండాలి. దీనిలో రూ. 1.8 కోట్లకు (60%) తగ్గకుండా ప్రజలకు ప్రతిపాదించాలి. ఈ నిబంధనలు పాటించిన కంపెనీలు మాత్రమే నిర్దష్టమైన దరఖాస్తును పూరించాలి.

1. కంపెనీ నమోదుకు అవసరమైన అన్ని పత్రాలు
2. వాటాలు, డిబెంచర్ల సర్టిఫికెట్స్, కేటాయింపు లేఖలు మొదలైన నమూనాలు జతపరచాలి.
3. మూలధన నిర్వహణ వివరాలు సమర్పించాలి.
4. వాటాల పంపిణీని వివరించే నివేదికను రూపొందించాలి.
5. గత పది సంవత్సరాలుగా చెల్లించిన లేదా ప్రకటించిన డివిడెండు బోనస్ వివరాలు అందించాలి.
6. వాటాలు, డిబెంచర్లతో వ్యవహరించడానికి అవసరమైన అనుమతులు పొందడానికి దరఖాస్తు చేసుకున్న వివరాలు అందించాలి.
7. కంపెనీ నమోదు కాలంనుంచి కంపెనీ కార్యకలాపాల సంక్షిప్త నివేదికను రూపొందించాలి.

**4. వివిధ రకాల స్టాక్ ఎక్ఛేంజ్ స్పెక్యులేటర్లను వివరించండి.**

జ. స్పెక్యులేషన్ స్వభావాన్ని బట్టి సెక్యూరిటీలను కొనుగోలు, అమ్మకాలు జరిపే విధానాన్ని క్రిందివిధంగా వర్గీకరించవచ్చు.

1. **బుల్స్ :** సెక్యూరిటీల ధరలు పెరుగుతాయనే ఆశతో వాటిని ప్రస్తుత ధరకు కొనడానికి ఒప్పందం కుదుర్చుకున్న స్పెక్యులేటర్లను బుల్స్ అని అంటారు. ఇతడు వాస్తవంగా సెక్యూరిటీల డెలివరీని తీసుకోడు.

2. **బేర్స్ :** సెక్యూరిటీల ధరలు తగ్గుతాయనే భావనతో వాటిని ప్రస్తుత ధరకు అమ్మడానికి ఒప్పందం కుదుర్చుకున్న స్పెక్యులేటర్లను బేర్స్ అంటారు.
3. **స్టాగ్ :** ఈ స్పెక్యులేటర్లు చాలా జాగ్రత్తగా వ్యవహరించే స్పెక్యులేటర్లు. ఒక కొత్త కంపెనీ వాటాలను జారీ చేసినప్పుడు ఈ స్పెక్యులేటర్లు అధిక మొత్తంలో దరఖాస్తు రుసుము చెల్లించి పెద్ద మొత్తాలలో వాటాల కోసం దరఖాస్తు చేస్తారు.
4. **లేమ్‌డక్ :** తమ దగ్గరలేని సెక్యూరిటీలను అమ్మడానికి ఒప్పందం కుదుర్చుకున్న వాటిని నెరవేర్చడానికి తక్కువ ధరలకు సెక్యూరిటీలు లభించక అవస్థలుపడే బేర్‌లను 'లేమ్‌డక్స్' అంటారు.

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. ద్రవ్య మార్కెట్ అనగానేమి? వాటి విధులను వివరింపుము.**

జ. ద్రవ్య మార్కెట్ అంటే అధిక ద్రవ్యత్వం కలిగిన స్వల్పకాలిక పరపతి సాధనాలతో పార్టీల మధ్య వర్తకం జరిగే పరపతి మార్కెట్. దీనిని ఆర్‌బిఐ నియంత్రిస్తుంది.

**ద్రవ్య మార్కెట్ విధులు**

1. స్వల్పకాలిక నిధుల సప్లయ్, డిమాండ్‌ను సమతుల్యం చేసే యంత్రంగా వ్యవహరిస్తుంది.
2. కేంద్ర బ్యాంకు తన జోక్యం ద్వారా ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యత్వం మరియు సాధారణ స్థాయి వడ్డీరేట్లను ప్రభావితం చేయడానికి ప్రధాన సమాచారాన్ని అందజేస్తుంది.
3. స్వల్పకాలిక నిధులను సమకూర్చేవారు, వాటిని వినియోగించేవారు మధ్యవర్తకం, స్పష్టమైన ధరతో తీర్చుకోవడానికి మార్గం చూపుతుంది.
4. నిర్వహణా మూలధన అవసరాలను తీర్చడానికి, స్వల్పకాలిక ఋణసౌకర్యాన్ని కల్పిస్తుంది.
5. పొదుపరులకు స్వల్పకాలిక పరపతి సాధనాలను జారీచేయడం ద్వారా ప్రభుత్వానికి నిధులను సమకూరుస్తుంది.
6. పరపతి సాధనాలతో వ్యవహరిస్తుంది.
7. నిధులు కలిగిన గృహస్తులు, పెట్టుబడిదారులు కలిసి వ్యవహారం జరపడం సాధ్యమయ్యేటట్లు చేస్తుంది.
8. వర్తక వాణిజ్యాల అభివృద్ధి చెందడానికి వీలుగా బిల్లును జారీచేస్తుంది.
9. పరపతి సాధనాలలో పెట్టుబడి పెట్టడంవల్ల ప్రజలలో పొదుపును పెంపొందిస్తుంది.
10. విలువైన, ఖచ్చితమైన సమాచారాన్ని అందించడం ద్వారా వ్యవహరించే పార్టీలు తమ సమయాన్ని, శ్రమను, నగదును ఆదా చేసుకోవడంలో సహాయపడుతుంది.

**2. ద్రవ్య మార్కెట్‌కి, మూలధన మార్కెట్‌కి మధ్యగల తేడాలను తెలపండి.**

జ.

| ద్రవ్య మార్కెట్ | మూలధన మార్కెట్ |
|---|---|
| 1. ఒక సంవత్సరంలోపు గడువు కలిగిన స్వల్పకాలిక పరపతి సాధనాలతో వ్యవహరిస్తుంది. | 1. దీర్ఘకాలిక విత్తమునకు సంబంధించిన వ్యవహారాలు జరుపుతుంది. |
| 2. వాణిజ్య బ్యాంకులు, ఆర్‌బిఐ, ఎల్ఐసి, జిఐసి, యుటిఐ మొదలైన సంస్థలు ఈ మార్కెట్ వ్యవహారాలలో పాల్గొంటాయి. | 2. మర్చంట్ బ్యాంకర్లు, విత్త సంస్థలు, విదేశీ పెట్టుబడి దారులు, మదుపర్లు ఇందులో పాల్గొంటారు. |

| | |
|---|---|
| 3. ట్రెజరీ బిల్లులు, వాణిజ్య పత్రాలు, పిలుపు ద్రవ్యం లాంటి పరపతి సాధనాలతో వ్యవహారాలు నిర్వహించబడతాయి. | 3. వాటాలు, డిబెంచర్లు, బాండ్లు, ప్రభుత్వ సెక్యూరిటీల సంబంధిత వ్యవహారాలు జరుగుతాయి. |
| 4. నిర్వహణ మూలధన అవసరాల నిమిత్తమై స్వల్ప కాలానికి నిధులు సమకూర్చబడతాయి. | 4. స్థిర మూలధన అవసరాల కోసం నిధులు అటు ప్రభుత్వానికి, ఇటు వ్యాపార సంస్థలకు సమకూర్చ బడతాయి. |
| 5. ఇందులోని పరపతి సాధనాలు అధిక ద్రవ్యత్వాన్ని కలిగి ఉంటాయి. | 5. ద్రవ్య మార్కెట్ పరపతి సాధనాలతో పోల్చితే సెక్యూరిటీలు కొంత తక్కువ ద్రవ్యత్వాన్ని కలిగి ఉంటాయి. |
| 6. ఇందులోని పరపతి సాధనాలు సురక్షితమైనవే కాక నష్టభయం తక్కువగా ఉంటుంది. | 6. ఇందులోని సెక్యూరిటీలు రాబడి విషయంలోను, పెట్టిన పెట్టుబడి వాపసురావడంలోనూ కూడా సురక్షితమైనవి కావు. |
| 7. పెట్టుబడిదారులకు అధిక రాబడిని ఆశించలేరు. | 7. పెట్టుబడిదారులు డివిడెండ్ల రూపంలో అధిక రాబడిని పొందవచ్చు. |
| 8. పరపతి సాధనాల ముఖ విలువ చాలా ఎక్కువ. | 8. సెక్యూరిటీల ముఖ విలువ తక్కువగా ఉంటుంది. |
| 9. వ్యాపార వ్యవహారాలు ఫోన్ ద్వారాగాని, ఇంటర్‌నెట్ ద్వారాగాని జరుగుతాయి. | 9. కొత్త సెక్యూరిటీలు, ఒకసారి జారీచేయబడి కొనుగోలు చేసిన సెక్యూరిటీల జారీల మార్కెట్ ద్వారా జరుగుతాయి. |
| 10. ద్రవ్య మార్కెట్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్రమబద్ధీకరిస్తుంది. | 10. మూలధన మార్కెట్‌ను సెబి క్రమబద్ధీకరిస్తుంది. |

**3. స్టాక్ ఎక్ఛేంజ్ అనగానేమి? దాని విధులను వివరింపుము.**

జ. స్టాక్ ఎక్ఛేంజ్ వ్యవస్థీకృతమైన 'సెకండరీ మార్కెట్'. ఈ స్టాక్ ఎక్ఛేంజ్‌లో పెట్టుబడిదారులు జారీచేసిన సెక్యూరిటీలను అమ్మడం, కొనడం జరుగుతుంది.

**స్టాక్ ఎక్ఛేంజ్ విధులు**

1. **వర్తకానికి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తుంది:** సెక్యూరిటీల వర్తకం తక్షణం మరియు నిరంతర సమాచారాన్ని పెట్టుబడిదారులకు అందిస్తుంది.
2. **ధరల సమాచారాన్ని అందిస్తుంది:** సెక్యూరిటీల ధరల సమాచారాన్ని ఎప్పటికప్పుడు విశ్వసనీయమైన మార్గాల ద్వారా, ప్రచురణ కర్తల ద్వారా పెట్టుబడిదారులకు అందిస్తుంది.
3. **పెట్టుబడిదారుల సంపదను పరిరక్షిస్తుంది:** సెక్యూరిటీల వర్తకానికి సంబంధించిన నియమనిబంధనలను సక్రమంగా అమలుపరుస్తూ, పెట్టుబడిదారుల ఆసక్తులను సంపదను రక్షిస్తుంది.

4. **క్లియరింగ్ హౌస్‌గా వ్యవహరిస్తుంది:** స్టాక్ ఎక్ఛేంజ్ అమ్మకందారుడు, కొనుగోలుదారుని తరఫున వ్యవహరిస్తూ, సెక్యూరిటీల వర్తకంలో సహాయపడుతుంది.
5. **ద్రవ్యత్వాన్ని కలిగిస్తుంది:** సెక్యూరిటీలను కలిగివున్న వ్యక్తి సులభంగా వాటిని నగదులోకి మార్చుకోవడానికి, తనకు అవసరమయినప్పుడు కొనుగోలుదారునకు అమ్మవచ్చు.
6. **కొత్త మూలధనాన్ని పొందడంలో సహాయపడుతుంది:** స్టాక్ ఎక్ఛేంజ్‌ల వల్ల ప్రస్తుతం నడుస్తున్న కంపెనీలు తమ అదనపు మూలధన అవసరాలను హక్కు వాటాల జారీ ద్వారా సులభంగా పొందవచ్చు.
7. **భారమితిగా వ్యవహరిస్తుంది:** సెక్యూరిటీల వర్తకం, ఒక దేశ ఆర్థిక వ్యవస్థను మరియు వర్తక, వాణిజ్య స్థితిగతులను తెలియజేస్తుంది.
8. **కంపెనీ కీర్తి ప్రతిష్టలను పెంచుతాయి.:** కంపెనీ వాటాలను స్టాక్ ఎక్ఛేంజ్ జాబితాలో చేర్చడం ద్వారా పేరు ప్రఖ్యాతలు కూడా మెరుగు అవుతాయి.
9. **స్పెక్యులేషన్ భయాలు తగ్గుతాయి:** వివిధ చట్టాల నియమ, నిబంధనలను పాటించడం వల్ల స్పెక్యులేషన్ భయాలు తగ్గుతాయి.
10. **స్పెక్యులేషన్‌కు దోహదపడుతుంది:** సెక్యూరిటీల ధరలలో ఏర్పడి మార్పులవల్ల వ్యాపారస్తుల స్పెక్యులేషన్‌కు పాల్పడి లాభాలను ఆర్జించవచ్చు.

❋ ❋ ❋ ❋ ❋

అధ్యాయం **2**

# వ్యాపార సేవలు

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. నగదు క్రెడిట్**

జ. ఒక ఖాతాదారుడు నిర్దిష్ట పరిమితి మేరకు ఋణం పొందడానికి బ్యాంకుతో కుదుర్చుకున్న ఒప్పందపు ఏర్పాటు.

**2. క్రెడిట్ కార్డు**

జ. బ్యాంకు వినియోగదారునికి వస్తువులను కొనుగోలు చేసినప్పుడు చెల్లింపులు నిర్ణీత కాలానికి చెల్లింపు జరిగేటట్లు సౌకర్యం కల్పించే కార్డు 'క్రెడిట్ కార్డు'.

**3. డిమాండ్ ఋణం**

జ. వినియోగదారుడు తక్కువ కాల వ్యవధిలో తీసుకున్న ఋణం అడిగినప్పుడు తిరిగి చెల్లించే ఏర్పాటు.

**4. ఓవర్ డ్రాఫ్ట్**

జ. ఒక ఖాతాదారుడు తన బ్యాంకులో గల నిల్వకంటే అధిక మొత్తంలో సొంతవాడకాల్లకై పొందిన సొమ్ము ఏర్పాటు.

**5. NEFT**

జ. నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ రియల్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ (National Electronic Fund Transfer - NEFT). ఇది దేశం అంతటా డిజిటల్ లావాదేవీలకు ఒక బ్యాంకు నుంచి మరొక బ్యాంకుకు బదిలీ చేయడానికి వీలు కల్పిస్తుంది.

**6. మిశ్రమ పాలసీ**

జ. ఈ పాలసీని కాల సంబంధిత, సముద్రయాన పాలసీ అంటారు. ఈ పాలసీ ఒక నిర్ణీత కాలానికి ప్రత్యేక సముద్ర మార్గం ద్వారా సరుకును చేరవేసే బీమాను కల్పిస్తుంది.

**7. ఎండోమెంట్ పాలసీ**

జ. ఈ పాలసీ ఒక ప్రత్యేక కాలపరిమితి కలిగి ఉండటం లేదా ఒక పరిమిత వయస్సు వరకు ఉంటుంది.

**8. వాయేజ్ పాలసీ**

జ. ఈ పాలసీ సముద్రయానం ద్వారా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి సరుకు తరలించేటప్పుడు అమలుపరిచేది.

**9. సంపూర్ణ జీవిత పాలసీ**

జ. ఈ పాలసీలో వ్యక్తి జీవించినంత కాలం కంపెనీకి ప్రీమియం చెల్లించవలసి ఉంటుంది. వ్యక్తి మరణం తర్వాత పాలసీ సొమ్ము మొత్తం చెల్లిస్తారు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. బ్యాంకుల వివిధ రకాల డిపాజిట్ ఖాతాల గురించి వివరించండి?**

**జ.** సాధారణంగా బ్యాంకులు నాలుగు రకాల డిపాజిట్లను స్వీకరిస్తాయి. అవి కరెంట్ డిపాజిట్లు పొదుపు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు మరియు రికరింగ్ డిపాజిట్లు.

ఎ) **కరెంటు డిపాజిట్లు :** ఈ డిపాజిట్లను డిమాండు డిపాజిట్లు అని కూడా పిలుస్తారు. ఈ డిపాజిట్లలోని సొమ్మును ఎప్పుడైనా ఉపసంహరించుకోవచ్చును. ఖాతాదారుడు బ్యాంకు సూచనల మేరకు కనీస నిల్వను ఉంచినప్పటికి ఎటువంటి వడ్డీని చెల్లించరు.

బి) **పొదుపు డిపాజిట్లు :** చిన్న మొత్తాలలో పొదుపు చేసుకునే మధ్యతరగతి ప్రజలు, వృత్తిదారులు పొదుపును నిర్వహించడానికి వడ్డి సంపాదించడానికి సులువైన మార్గం పొదుపు డిపాజిట్లు అవసరంమేరకు నగదును డిపాజిట్ చేయడం పరిమితికి నగదును లోబడి ఉపసంహరించడానికి సౌకర్యం ఉంటుంది.

సి) **ఫిక్స్‌డ్ డిపాజిట్లు :** డిపాజిట్ చేసిన సొమ్మును గడువు ముగిసే కాలం వరకు తిరిగి తీసుకోవడానికి వీలుపడని ఖాతాలు.

డి) **రికరింగ్ డిపాజిట్లు :** మదుపుదార్లు ఒక నిర్ణీత మొత్తాన్ని నిర్దిష్ట కాలానికి ప్రతినెల డిపాజిట్ చేసే ఏర్పాటు.

**2. బ్యాంకులు సమకూర్చే వివిధ రకాల రుణాల గురించి చర్చించండి?**

జ. **బ్యాంకులు అందించే వివిధ ఋణాలలోని రకాలు**

1. **కన్సూమర్ క్రెడిట్ :** వ్యక్తిగత అవసరాలైన వైద్య ఖర్చుల బిల్లుల చెల్లింపులు టెలివిజన్‌సెట్లు, రిఫ్రిజిరేటర్లు వంటి వస్తువులను కొనుగోలు చేయడానికి బ్యాంకులు పరిమితమైన మొత్తంలో గృహస్థులకు ఋణాలను మంజూరు చేస్తాయి.
2. **ఇతర రుణాలు:** ఇతర బ్యాంకు ఋణాలలో ఎగుమతి దారులకు ప్యాకింగ్ కోసం ఋణాలు తక్కువ వ్యవదికి కల్పించి కొనుగోలు చేసిన వస్తువులకు ఎగుమతి బిల్లులను చెల్లిస్తారు.
3. **ఓవర్ డ్రాఫ్ట్ సదుపాయం:** ఇటువంటి పథకంలో ఖాతాదారుని ఖాతాలోని సొమ్ము నిల్వ ఉంటే ముందుగా ఏర్పడిన ఒప్పందం ప్రకారం నిర్ణీత అధిక సొమ్మును ఉపసంహరించుకునే సదుపాయం ఉంటుంది.
4. **టర్మ్ లోన్స్:** బ్యాంకులు వ్యాపారస్తులకు, పారిశ్రామిక వేత్తలకు వ్యవసాయదారులకు పూచీకత్తుపై ఋణాలను అందిస్తాయి.
5. **రిటైల్ రుణాలు:**

ఎ) **గృహ రుణాలు :** నూతన గృహ కొనుగోలుకు గృహ పథకాలను అందించాలనే ఉద్దేశంతో స్థాపించబడింది ఇతర ఆర్థిక సంస్థలు గృహ రుణ సదుపాయం కల్పిస్తాయి.

**బి) వాహన రుణాలు :** వాహన ఋణాలు సౌకర్యాన్ని బ్యాంకులు ఖాతాదారులకు అందించి వాహన విలువ మొత్తాన్ని సులభవాయిదాలలో చెల్లించే ఏర్పాట్లు చేస్తాయి.

**సి) విద్య రుణం :** డబ్బు కొరత కారణంగా భారతదేశంలో మరియు విదేశాలలో ఉన్నత విద్యను కొనసాగించలేని విద్యార్థులకు ఈ రుణాలు ఇవ్వబడతాయి.

**డి) వ్యక్తిగత రుణాలు :** వ్యక్తిగత రుణం అనేది వ్యక్తిగత అవసరాలు తీర్చడానికి బ్యాంకులు మంజూరు చేసే పూచీ లేని రుణం, వ్యక్తిగత ఋణాల కోసం నిర్దేశిత బ్యాంకులో ఖాత ఉన్నపుడు మాత్రమే మంజూరు చేయబడుతుంది.

**3. బీమాను నిర్వచించండి. బీమాకు సూత్రాలు ఏమిటో తెలపండి.**

జ. ఒక వ్యక్తికి కలిగిన నష్టాన్ని భర్తీ చేయడానికి వ్యక్తుల సమూహంలోని నష్టాన్ని బదిలీ కల్పించే ఒక సామాజిక సాధనం.

**బీమా సూత్రాలు**

1. **అత్యంత విశ్వాసం :** బీమా కాంట్రాక్టులోని పార్టీలు తమకు సంబంధించిన సమాచారాన్ని కాంట్రాక్టు ఏర్పాటుకు ముందే తెలియచేయాలి.
2. **బీమాపై ఆసక్తి :** బీమా కాంట్రాక్టులోని పార్టీలకు తమ జీవితంపైగాని, ఆస్తిపైగాని బీమా చేయడానికి ఆసక్తి కలిగి ఉండాలి మరియు సమయానికి పాలసీ ప్రీమియం చెల్లించాలి.
3. **నష్టపరిహారం :** జీవిత బీమా మినహా మిగతా కాంట్రాక్టులన్ని ఆర్థిక నష్టాన్ని పూరించే కాంట్రాక్టులు.
4. **ప్రతినివేశం :** బీమా కంపెనీ నష్టపోయిన వ్యక్తికి చెల్లింపులు చేసిన తరువాత ఆస్తిపై గల హక్కులను పొందే ఏర్పాటు ఉంటుంది.
5. **వంతుల వారీ చెల్లింపు :** వ్యక్తులు ఒక కంపెనీ కంటే ఎక్కువ కంపెనీలలో బీమా చేసినపుడు మరియు నష్టం సంభవించినపుడు కంపెనీలు చెల్లించాల్సిన మొత్తాన్ని సర్దుబాటు చేసుకొంటాయి.

**4. బీమా విధులను వివరించండి?**

జ. బీమా విధులను రెండు భాగాలుగా విభజించవచ్చు

(1) ప్రాథమిక విధులు, (2) సెకండరీ విధులు

**ప్రాథమిక విధులు**

**ఎ) నిశ్చిత స్థితి :** బీమా ద్వారా నష్టపరిహారాన్ని చెల్లించడం నిశ్చయం అని తెలియజేస్తుంది. అనిశ్చితి గల నష్టాన్ని తగ్గించడానికి తగిన ప్రణాళిక, వ్యూహం ఉండాలి.

**బి) భద్రతను కల్పించడం :** ప్రమాదం ఏర్పడే ముందు భావి నష్టానికి తగిన భద్రతను బీమా కల్పిస్తుంది. బీమా లేనట్లయితే ప్రమాదం సంభవించినప్పుడు ఆసక్తిగల వ్యక్తి సమయం, డబ్బు భారీగా నష్టపోయే అవకాశం ఉంటుంది.

**సి) నష్టభయాన్ని పంచుకోవడం :** జరగబోయే నష్టం అనిశ్చితిగా ఉంటుంది. అదేవిధంగా అనిశ్చితమైన సందర్భాలలో ఉత్పన్నమయ్యే నష్టంకూడా అనిశ్చితంగానే ఉంటుంది. ప్రమాదం సంభవించినప్పుడు నష్టాన్ని వ్యాప్తి చేసి అందరికీ పంపకం చేయబడుతుంది.

**సెకండరీ విధులు**

**ఎ) నష్ట నివారణ :** ప్రమాదం సంభవించినప్పుడు జరిగే నష్టాన్ని నివారించడానికి బీమా కంపెనీలు కలిసికట్టుగా చర్యలు తీసుకోవడం వల్ల బీమా చేసే వ్యక్తికి ఎంతో ఉపకరిస్తుంది.

**బి) మూలధన ఏర్పాటు :** సమాజానికి కావలసిన మూలధన ఏర్పాట్లను బీమా కంపెనీలు సృష్టిస్తాయి. సేకరించిన సొమ్మును ఉత్పాదక మార్గంలో పెట్టుబడులు పెడతాయి.

**సి) నైపుణ్యతను మెరుగుపరచడం :** జీవితాన్ని, మనస్సును బీమా సంస్థల పట్ల శ్రద్ధను చూపవచ్చు. దీనివల్ల స్వంతంగా నైపుణ్యత పెంచుకోవడమేగాక సాధారణ ప్రజల నైపుణ్యాన్ని పెంచడానికి అవకాశం ఉంది.

**5. IRDA అంటే ఏమిటి? IRDA అధికారాలను, విధులను వివరించండి?**

**జ.** బీమా నియంత్రణ మరియు అభివృద్ధి అథారిటీ (IRDA) ని స్థాపన హైదరాబాదు ప్రధాన కార్యాలయంగా బీమా, బీమాయేతర కంపెనీలను జాతీయ స్థాయిలో నిర్వహణకు, నియంత్రణకు ఉద్దేశించి భారత ప్రభుత్వం నడుపుచున్నది. భారత పార్లమెంటు ద్వారా బీమా నియంత్రణ మరియు అభివృద్ధి అథారిటీ చట్టం, 1999ను రూపొందించి 2002 సం॥లో చట్టంలోని లోపాలను అధిగమించడానికి సవరణలు చేయడం జరిగింది.

**IRDA అధికారాలు, విధులు**

1. బీమా కాంట్రాక్టులో గల నియమ, నిబంధనలకు లోబడి పాలసీదారులకు భద్రత కల్పించడం.
2. బీమా ఏజెంట్లకు అవసరమైన అర్హ, శిక్షణకు సంబంధించిన అంశాలను నిర్ధారించడం.
3. సర్వేయర్లకు, విలువ నిర్ధారితులకు నడవడి విధానాన్ని తెల్పడం.
4. బీమా వ్యాపారం వృద్ధికై ప్రోత్సాహాన్ని కల్పించడం.
5. బీమా కంపెనీలు పెట్టే పెట్టుబడుల నిర్వహణ, నియంత్రణను శక్తికి తగినట్లుగా చర్యలు తీసుకోవడం.
6. సుంకాల సలహా సంఘం వ్యవహార తీరును పర్యవేక్షించడం.

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. బ్యాంకింగ్‌ను నిర్వచించి బ్యాంకింగ్ విధులను వివరించండి?**

**జ.** బ్యాంకింగ్ క్రమబద్ధీకరణ చట్టం 1949 ప్రకారం ప్రజల నుంచి నగదు రూపంలో సేకరించిన డిపాజిట్లను పెట్టుబడి పెట్టడానికి లేదా ఇతరులకు రుణాలుగా ఇవ్వడానికి ఆమోదించి వారు కోరినప్పుడు లేదా ఇతరత్రా తిరిగి చెల్లించడానికి చెక్కు, డ్రాఫ్టు, ఆదేశం లేదా ఇతరత్రా నగదును పొందడాన్ని 'బ్యాంకింగ్'గా నిర్వచించవచ్చు.

**బ్యాంకు విధులు**

**ఎ) డిపాజిట్లు ఆమోదం:** వాణిజ్య బ్యాంకుల ప్రాథమిక విధులలో డిపాజిట్లు ఆమోదం ముఖ్యమైంది. గృహ రంగం నుంచి బ్యాంకులు పొదుపు రూపంలో నగదును సమీకరిస్తాయి. వినియోగదారుల నుంచి ఆమోదించే వివిధ డిపాజిట్లు స్థిర డిపాజిట్లు, కరెంటు డిపాజిట్లు, పొదుపు డిపాజిట్లు మరియు రికరింగ్ డిపాజిట్లుగా ఉంటాయి.

**బి) రుణాలు అందించడం**

**1) ఓవర్ డ్రాఫ్ట్ :** బ్యాంకు ఖాతాదురుడు పరిమితికి లోబడి అంగీకారం ప్రకారం బ్యాంకులో ఖాతాదారుని నిల్వకు మించి నగదును ఉపసంహరించుకునే సదుపాయం.

2) **నగదు రుణం :** ఒక ఖాతాదారుడు నిర్దిష్ట పరిమితి మేరకు రుణం పొందడానికి బ్యాంగులో కుదుర్చుకున్న ఒప్పందపు ఏర్పాటు.

3) **కాలపరిమితి రుణాలు :** స్థిరమైన తగిన కాలానికి బ్యాంకులు రుణాలను అందించి స్థిరమైన వడ్డికి వాయిదా పద్ధతులలో సొమ్మును తిరిగి చెల్లించే సదుపాయాన్ని కల్పిస్తాయి.

సి) ఏజెన్సీ సేవలు

1) **సాధనాల క్రయవిక్రయాలు :** బ్యాంకులు వినియోగదారుల తరపున వాటాలు, స్టాక్‌లు, బాండ్లు, డిబెంచర్ల వంటి సెక్యూరిటీలు క్రయవిక్రయాలను కొనసాగిస్తాయి.

2) **వాటాలపై డివిడెండ్ల సేకరణ :** బ్యాంకు ఖాతాదారుల సొంత వాటాలపై డివిడెండ్‌ను డిబెంచర్లపై వడ్డీని సేకరించి ఖాతాలకు జమ చేసే సౌకర్యాన్ని బ్యాంకులు కల్పిస్తాయి.

3) **ఆదాయపు పన్ను కన్సల్టెన్సీ :** వినియోగదారులు ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు కోసం బ్యాంకులు నిష్ణాతులను నియమించి పన్ను రిటర్నులు దాఖలు చేయడంతోపాడు రిఫండ్ పొందేందుకు సహాయం చేస్తాయి.

డి) సాధారణ ప్రయోజన సేవలు

1) **లాకర్ సదుపాయం :** బ్యాంకులు వాటి వినియోగదారులకు లాకర్ సదుపాయాన్ని కల్పిస్తాయి.

2) **ట్రావెలర్స్ చెక్కులు మరియు క్రెడిట్ కార్డులు :** బ్యాంకులు వినియోగదారులు ప్రయాణించే సందర్భంలో నగదు దొంగలబారిన పడకుండా, పోగొట్టుకోకుండా ట్రావెలర్స్ చెక్కులు జారీ చేస్తాయి.

3) **పరపతి పత్రం :** వినియోగదారుల పరపతి విలువను ధృవీకరిస్తూ బ్యాంకులు పరపతి పత్రాన్ని జారీ చేస్తాయి.

❊ ❊ ❊ ❊ ❊

అధ్యాయం **3**

# ఎంట్రప్రిన్యూర్‌షిప్

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. సంస్థ నిర్వచనం**

జ. నష్ట భయంతో కూడిన, సంక్లిష్టమైన, కష్టతరమైన పనిని అనేక మంది చేపట్టే వ్యాపకం లేదా ప్రాజెక్టు.

**2. నవ కల్పన**

జ. నవకల్పన అంటే కొత్త పనులను చేయడం లేదా పత పనులను ఒక కొత్త పద్ధతిలో చేయడం.

**3. అనుకరణ ఎంట్రప్రిన్యూర్లు**

జ. అనుకరణ ఎంట్రప్రిన్యూర్లు కొత్త వస్తువులను రూపకల్పనలు చేయలేక విజయవంతమైన ఇతరుల వస్తువులను అనుకరిస్తూ వాటిని పోలిన వస్తువులనే ఉత్పత్తి చేస్తుంటారు.

**4. నిదానపు ఎంట్రప్రిన్యూర్లు**

జ. ఈ ఎంట్రప్రిన్యూర్లు వారి పూర్వీకులు, సీనియర్లు అవలంబించిన మార్గాలను సులభంగా వాడలేక కొత్త పద్ధతులను, కొత్త భావాలను ఒకేమారు కాకుండా నిదానంగా అమలుపరుస్తుంటారు.

**5. స్థిరచిత్తపు ఎంట్రప్రిన్యూర్లు**

జ. ఈ ఎంట్రప్రిన్యూర్లు మార్పులను ఏమాత్రం అంగీకరించకపోవడం వల్ల ఆధునికరంగంలో వెనుకబడి ఉండి వ్యాపారాలను మూసివేయడానికి కూడా సిద్ధపడతారు.

**6. ప్రేరేపిత ఎంట్రప్రిన్యూర్లు**

జ. ప్రభుత్వంగానీ, ప్రభుత్వేతర సంస్థలుగానీ అందించే ఆర్థిక, ఆర్థికేతర సహాయాన్ని, రాయితీలను, సబ్సిడీలను, శిక్షణలను, ఇతర ప్రయోజనాలను పొందడానికై ప్రేరేపించబడి ఎంట్రప్రిన్యూర్‌గా అవతరించే వ్యక్తిని ప్రేరేపిత ఎంట్రప్రిన్యూర్ అంటారు.

**7. నాయకత్వం**

జ. నాయకత్వం అంటే మేనేజర్ తన కింది అధికారులను ఉత్ప్రేరణ చేసే సామర్థ్యం కలిగివుండటం. వారు తమ పనిలో నమ్మకంతో, ఉత్సాహంతో పనిచేసే పరిస్థితులను కల్పించడం.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. ఎంట్రప్రిన్యూర్ విధులను వివరించండి.**

జ. **ఎంట్రప్రిన్యూర్ విధులు**

1. **నవకల్పన:** ఎంట్రప్రిన్యూర్ అనే పదం 'నవకల్పన'తో ముడిపడి ఉంటుంది. నవకల్పన అంటే కొత్త పనులను చేయడం లేదా పాత పనులను ఒక కొత్త పద్ధతిలో చేయడం. ఇందులో కొత్త వస్తువుల ఉత్పత్తి, కొత్త మార్కెట్ల సృష్టి మొదలయినవి ఉంటాయి.
2. **రిస్కు భరించడం:** వినియోగదారుల అభిరుచులలో, ఉత్పత్తి పద్ధతులలో ప్రభుత్వ విధానాలలో మార్పులు రావడం వల్ల చేస్తున్న వ్యాపారాలకు నష్టాలు ఏర్పడవచ్చు. ఈ నష్టాలను భరించడానికి ఎంట్రప్రిన్యూర్ సిద్ధంగా ఉండాలి.
3. **వ్యవస్థీకరణ, నిర్వహణ:** వ్యవస్థీకరణ, నిర్వహణ అనేవి ఎంట్రప్రిన్యూర్ ముఖ్య విధులు. వివిధ ఉత్పత్తి కారకాలను సమీకరించడం వాటిని వస్తుసేవల ఉత్పత్తికి వీలుగా వాటిని మలచుకొనవలసి ఉంటుంది. రోజువారీ నిర్వహణకు అవసరమైన ఉత్పత్తి ప్రణాళికలు, అమ్మకాల నిర్వహణ, సిబ్బంది నిర్వహణకు సంబంధించిన విధులను కూడా అతడు చేపట్టవలసి ఉంటుంది.
4. **వ్యాపార ప్రణాళీకీకరణ:** ఎంట్రప్రిన్యూర్ ఒక క్రమబద్ధమైన పద్ధతిని రూపొందించి, వాస్తవ విషయాలను శాస్త్రీయంగా విశ్లేషించి, వాటి పరిణామాలను ఊహిస్తూ భవిష్యత్తును అంచనా వేయాలి.
5. **నిర్ణయాలు తీసుకోవడం:** ఎంట్రప్రిన్యూర్ నిర్వర్తించాల్సిన మరొక ముఖ్యమైన విధి నిర్ణయాలు తీసుకోవడం. సంస్థ కార్యకలాపాలకు సంబంధించి ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోవలసిన పరిస్థితులు ఉంటాయి.

**2. ఎంట్రప్రిన్యూర్, ఎంట్రప్రిన్యూర్‌షిప్‌ల మధ్య వ్యత్యాసాలు తెలుపండి.**

జ.

| ఎంట్రప్రిన్యూర్ | ఎంట్రప్రిన్యూర్‌షిప్ |
|---|---|
| 1. ఎంట్రప్రిన్యూర్ ఒక వ్యక్తి | 1. ఎంట్రప్రిన్యూర్‌షిప్ ఒక కార్యాచరణ ప్రణాళిక. |
| 2. ఎంట్రప్రిన్యూర్ పరిపాలనా కర్త. | 2. ఎంట్రప్రిన్యూర్‌షిప్ అనేది ఒక పరిపాలనాంశం. |
| 3. ఎంట్రప్రిన్యూర్ రిస్క్‌ను భరిస్తాడు. | 3. ఎంట్రప్రిన్యూర్‌షిప్ రిస్కుతో కూడిన చర్య. |
| 4. ఎంట్రప్రిన్యూర్ నవకల్పన కర్త. | 4. ఎంట్రప్రిన్యూర్‌షిప్ నవకల్పన ప్రక్రియ. |
| 5. ఎంట్రప్రిన్యూర్ ఉత్పత్తి కారకాలను సమ్మేళన పరుస్తాడు. | 5. ఎంట్రప్రిన్యూర్‌షిప్ ఉత్పత్తికారకాల వినియోకప్రక్రియ. |
| 6. ఎంట్రప్రిన్యూర్ నాయకుడు. | 6. ఎంట్రప్రిన్యూర్‌షిప్ అనేది నాయకత్వం. |
| 7. ఎంట్రప్రిన్యూర్ చొరవ తీసుకునే వ్యక్తి. | 7. ఎంట్రప్రిన్యూర్‌షిప్ చొరవ తీసుకునే చర్య. |

**3. డన్‌హోఫ్ (Danhof) ఔత్సాహికులను ఏవిధంగా వర్గీకరించాడో తెలియజేయండి.**

జ. డన్‌హోఫ్ ఎంట్రప్రిన్యూర్లను నాలుగు రకాలుగా విభజించాడు. అవి

1. **నవకల్పన ఎంట్రప్రిన్యూర్లు :** ఎంట్రప్రిన్యూర్ అంటే కొత్తరకపు వస్తువులను ప్రవేశపెట్టడం, కొత్త ఉత్పత్తి పద్ధతులను అవలంబించడం.
2. **అనుకరణ ఎంట్రప్రిన్యూర్లు :** వీరు అభివృద్ధి చెందుతున్న దేశాలలో కనిపిస్తారు. వీరు కొత్త వస్తువుల రూపకల్పనలు

చేయలేక, విజయవంతమైన ఇతరుల వస్తువులను అనుకరిస్తూ వాటిని పోలిన వస్తువులనే ఉత్పత్తి చేస్తుంటారు.

3. **నిదానపు ఎంట్రప్రిన్యూర్లు :** నిదానపు ఎంట్రప్రిన్యూర్లు బహుజాగ్రత్తగా ఉండే వ్యక్తులు. వేగవంతమైన మార్పులను వీరు అంగీకరించరు. వారి పూర్వీకులు, సీనియర్లు అవలంబించిన మార్గాలను సులభంగా వీడలేరు.

4. **స్థిరచిత్తపు ఎంట్రప్రిన్యూర్లు :** వీరు నిదానపు ఎంట్రప్రిన్యూర్లు కంటే మొండివారు. మార్పులను ఏమాత్రం అంగీకరించరు. ఈ కారణంగా ఆధునిక రంగంలో వీరు వెనుకబడి ఉంటారు. వ్యాపారాలను మూసివేయడానికైనా సిద్ధపడతారు.

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. ఎంట్రప్రిన్యూర్‌ను నిర్వచించి, వారి లక్షణాలను వివరించండి.**

జ. **ఎంట్రప్రిన్యూర్ :** ఎంట్రప్రిన్యూర్ అనే వ్యక్తి ఒక ఆర్థిక ఏజెంటు. భూమి, శ్రమ, పెట్టుబడి అనే ఉత్పత్తి కారకాలను సంఘటితపరచి, వాటిని ఉపయోగించడం ద్వారా ఉత్పత్తి చేసిన వస్తువు యొక్క విలువను నిర్ధారించి, తన పెట్టుబడికి పునరుపయోగం కలిగేవిధంగా నిర్వహించేవాడు.

**ఎంట్రప్రిన్యూర్ లక్షణాలు :**

1. **నవకల్పన:** ఎంట్రప్రిన్యూర్ ప్రస్తుతం లేని ఒక అంశాన్ని ఊహించి, దాన్ని విశ్లేషించి అమలుపరుస్తాడు. పాత భావాలకు స్వస్తి చెప్పడం, కొత్త పద్ధతులకు నాంది పలకడం అతని ముఖ్య లక్షణం.

2. **రిస్కు భరించడం:** కొత్త వ్యాపారాలేవైనా రిస్కు ఎక్కువగా కలిగివుంటాయి. ఈ కొత్త వ్యాపారాలలో ఎంట్రప్రిన్యూర్‌లు విజయం పొందవచ్చు లేదా ఓటమి చవిచూడవచ్చు. రెండింటికి సిద్ధంకావడమే రిస్కును భరించడం.

3. **ఆత్మవిశ్వాసం:** ఎంట్రప్రిన్యూర్లకు ఆత్మవిశ్వాసమే మొదటి మెట్టు. వారు తమ శక్తి సామర్థ్యాలమీద నమ్మకం ఉంచి పోటీని, అనిశ్చిత పరిస్థితిని ఎదుర్కోవడమే కాకుండా, పరిస్థితులను తమకనుకూలంగా మార్చుకోగలమనే ధీమా కలిగివుంటారు.

4. **కఠిన శ్రమ:** ఎంట్రప్రిన్యూర్లు కఠిన శ్రమ చేస్తారు. లక్ష్యసాధన కోసం వారు ఎన్ని గంటలైనా వరుసగా శ్రమచేస్తారు.

5. **లక్ష్యస్థాపన:** లక్ష్యాలను నిర్ణయించుకొని, వాటిని సాధించడానికి కృషి చేయడంలోనే ఎంట్రప్రిన్యూర్ నిజమైన సంతృప్తి పొందుతాడు.

6. **జవాబుదారీతనం:** ఎంట్రప్రిన్యూర్లు జయాపజయాలను సమానంగా స్వీకరిస్తారు. నిజమైన ఎంట్రప్రిన్యూర్ ఓటమిని విజయానికి మెట్టుగా భావించి కొనసాగించవలసి ఉంటుంది.

7. **నాయకత్వం:** మనిషి యొక్క ఆదర్శవంతమైన గుణానికి ప్రాతినిధ్యం వహించేదే నాయకత్వం. ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని సాధించడానికి తమ శాయశక్తులను ఉపయోగించడానికి నాయకుడు తనను అనుసరించే వారికి మార్గదర్శకాన్ని చూపిస్తూ వారిని ప్రభావితం చేస్తాడు. కాబట్టి ఔత్సాహికుడు విజయవంతమైన ఔత్సాహికుడుగా రాణించాలంటే అతను తప్పకుండా నాయకత్వపు గుణాలను కలిగివుండాలి.

8. **నిర్వహణ నైపుణ్యాలు:** ఏ వ్యక్తి అయితే పారిశ్రామిక ఔత్సాహికునిగా రాణించాలనుకుంటాడో, అతనికి తప్పకుండా లాభాలు ఆర్జించాలనే తపనను, సంపదను పెంచుకోవాలనే అభిలాష కలిగివుండాలి. ఈ లక్ష్యాలు నెరవేరాలంటే, ఔత్సాహికునికి నిర్వహణ నైపుణ్యాల అవసరం చాలా ఉంది.

# వ్యాపారాన్ని నెలకొల్పడం

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. ప్రాజెక్ట్ నివేదిక**

జ. వస్తువును, వ్యాపార వ్యవస్థ ఏది అన్నది నిర్ణయించుకున్న తరవాత వ్యవస్థాపకుడు అతని ఆలోచనలను కాగితంపై పెట్టి వివరించడం.

**2. దీర్ఘకాలిక ఋణాలు**

జ. స్థిరాస్తులైన ప్లాంటు, యంత్రాలు, భూమి, భవనాలు, సెక్యూరిటీ డిపాజిట్లు మొదలైన వాటి సేకరణ కోసం నిధులను సమకూర్చుకోవడానికి పొందే రుణాలు.

**3. బ్రిడ్జ్ రుణాలు / వారధి రుణాలు**

జ. దీర్ఘకాలిక రుణం మంజూరు అయ్యేవరకు ప్రాజెక్ట్ నడిపించడానికి అయ్యే ఖర్చులను చెల్లించుకునేందుకు తీసుకున్న రుణం.

**4. నిర్వహణ మూలధనం**

జ. తనఖా, కుదువ, క్యాష్ క్రెడిట్ బిల్లు సౌకర్యంతో తీసుకునే అతి స్వల్పకాలిక అడ్వాన్సులనే నిర్వహణ మూలధనం అంటారు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. సూక్ష్మ, చిన్నతరహా, మధ్యతరహా పారిశ్రామిక యూనిట్ల విషయంలో తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక నిబంధనలు ఏమిటో తెలపండి.**

జ. ఎ) సూక్ష్మ, చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమల కోసం పారిశ్రామికవాడలలో సరిపడా స్థాయిలలో ప్లాంట్ల ఏర్పాటు, సూక్ష్మ యూనిట్లకై అభివృద్ధిపరచబడిన షెడ్స్ కేటాయింపు

బి) ప్రారంభ దశలోనే ఇబ్బందులకు గురి అయిన పరిశ్రమలను మెరుగుపరచడానికి ప్రత్యేకమైన నిధిని ఏర్పరచడమైనది.

సి) మేథోసంపత్తి నమోదులు సహాయాన్ని అందించడానికి ప్రత్యేక నిధి ఏర్పాటు.

డి) అధికారిక అనుమతిలేకుండా చౌర్యానికి పాలుపడే వారినుంచి ఔత్సాహికులకు రక్షణ కలిగించడానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయడమైనది.

ఇ) సూక్ష్మ, చిన్నతరహా మరియు మధ్యతరహా పరిశ్రమల రంగాన్ని ఆధునికరించడానికి, సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడానికి ప్రత్యేక నిధిని కల్పించడమైనది.

ఎఫ్) జాతీయ, అంతర్జాతీయ వర్తక ప్రదర్శనలలో పాల్గొనడానికి మార్కెటింగ్ చేయూతను ప్రభుత్వం అందిస్తుంది.

జి) సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఔత్సాహికుల అవసరాలను తీర్చడానికి గాను ఒక సంప్రదింపుల పానల్‌ను ప్రభుత్వం ఏర్పరచింది.

హెచ్) రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన రాష్ట్రస్థాయి బ్యాంకర్స్ కమిటీని ఏర్పాటుచేసింది.

ఐ) ఇండస్ట్రియల్ ప్రమోషనల్ ఆఫీసర్స్ స్థాయిలోనే అనుమతలు ఇవ్వడానికి లైసెన్స్‌లు జారీచేయడానికి అధికార వికేంద్రీకరణ చేయడమైనది.

**2. మన రాష్ట్రంలోని ఎస్సీ/ఎస్టీ ఔత్సాహికులకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రత్యేక చేయూతలు ఏమిటి?**

జ.ఎ) ఎస్సీ/ఎస్టీ ఔత్సాహికులకు ఒక ప్రత్యేకమైన, ప్రత్యక్ష ఫండింగ్ కార్యక్రమం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం.

బి) రాష్ట్ర ప్రభుత్వం మార్జిన్ మనీ రిఫండ్ స్కీమ్‌ను ఏర్పరచి రూ. 5 కోట్లు ఇందుకుగాను కల్పించి మార్జిన్ మనీని చెల్లించడం.

సి) పారిశ్రామిక పార్కులలో ప్లాట్లు కేటాయింపు మరియు వాటిలో 22% రిజర్వేషన్ సౌకర్యం ఏర్పరచింది.

డి) పెద్ద పరిశ్రమలలో వైవిధ్యభరితమైన సప్లయ్‌దారుల అవకాశాలను కల్పించడమైనది.

ఇ) కేంద్రప్రభుత్వం యొక్క SME ప్రొక్యూర్‌మెంట్ పాలసీకి అనుసంధానంగా, రాష్ట్ర ప్రభుత్వం కూడా 20% ప్రొక్యూర్‌మెంట్ పాలసీని రూపొందించింది.

ఎఫ్) ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు ప్రత్యేకంగా ఇంటెన్సివ్ ఎంట్రిప్రెన్యూర్, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్‌ను నిర్వహించడం.

జి) రవాణా రంగం కాకుండా, ఇతర సేవా రంగ యూనిట్లపై ఔత్సాహికులు ఆసక్తి కనబరిస్తే, వడ్డీ సబ్సిడీని కల్పిస్తుంది.

హెచ్) ఎస్సీ/ఎస్టీల కోసం ప్రత్యేక కార్యక్రమాలను దళిత్ ఇండియా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ లాంటి సంస్థలు చేపట్టి, వారి ఔత్సాహిక కార్యక్రమాల ప్రణాళికీకరణ, అమలుపరచడం, నియంత్రించడంలో చేయూతను ఇవ్వడం.

ఐ) అన్ని జిల్లా మరియు రాష్ట్రస్థాయి కమిటీలలో ఎస్సీ/ఎస్టీ ఔత్సాహికులకు ప్రాతినిధ్యం కల్పించడం.

* * * * *

అధ్యాయం **4**

# అంతర్గత వర్తకం - అంతర్జాతీయ వర్తకం

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. టోకు వర్తకం**

జ. వస్తువులను ఉత్పత్తి దారుల నుంచి లేదా తయారీ దారుల నుంచి పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి, తరువాత వాటిని చిన్న మొత్తంలో చిల్లర వర్తకులకు అయ్యే వర్తకులు.

**2. వీధి విక్రయశాలలు**

జ. ఈ సంచార వర్తకులు తమ ఖాతాదురులను వెతికే ఉద్ధేశంతో ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి తిరుగుతారు. వీరు తక్కువ విలువ కలిగిన, స్థానికంగా ఉత్పత్తి అయిన వస్తువులను ఖాతాదారుల ఇంటి వద్దనే అమ్ముతారు.

**3. చౌక ధర విక్రయదారులు**

జ. చౌకధర విక్రయదారులు తమ వర్తకాన్ని కొంత కాలానికి అద్దెపై తీసుకున్న చిన్న దుకాణాల ద్వారా నిర్వహిస్తారు. వీరు ఒక ప్రాంతంలో తమ వర్తకం సరిగా జరగడంలేదని భావించిన వెంటనే మరొక ప్రాంతానికి వెళ్ళిపోతారు.

**4. ఒకసారి ఉపయోగించిన వస్తు విక్రయశాలలు**

జ. వీరు ఒకసారి వాడిన వస్తువులతో లేదా పాత వస్తువులతో వ్యాపారం చేస్తారు. వస్తువులను తక్కువ ధరలకు అమ్ముతారు.

**5. లోపాలున్న వస్తువులను విక్రయించే దుకాణాలు**

జ. లోపాలున్న వస్తువులను విక్రయించే దుకాణాలు నాణ్యత లోపించిన వస్తువులతో వ్యాపారం చేస్తాయి. వీరు వస్తువులను డిస్కౌంట్ ధరలకు అమ్ముతారు.

**6. బహుళ విక్రయశాలలు**

జ. ఒక నిర్దిష్టమైన ప్రదేశం లేదా పట్టణం లేదా నగరం యొక్క వివిధ ప్రాంతాలలో నాణ్యమైన, ప్రామాణీకృత వస్తువులను అమ్మే దుకాణాలు.

**7. గిడ్డంగి**

జ. వస్తువులకు దీర్ఘకాలం పాటు కాల ప్రయోజనాన్ని కల్పిస్తూ, వస్తువులను భద్రపరిచే ప్రాంతాలు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. వర్తకంను ఎలా వర్గీకరించవచ్చు?**

**జ.** వర్తకాన్ని నిర్వహించే భౌగోళిక సరిహద్దులపై ఆధారపడి, వర్తకాన్ని స్వదేశీ వర్తకం (అంతర్గత వర్తకం) విదేశీ వర్తడం (అంతర్జాతీయ వర్తకం)గా వర్గీకరించవచ్చు.

**1) అంతర్గత వర్తకం:–** స్వదేశీ వర్తకంలో కొనుగోలు, అమ్మకందారులు మధ్య వస్తువుల మారకం భారతదేశ సరిహద్దులలో జరుగుతుంది. ఈ వర్తకాన్ని మళ్ళీ టోకు వర్తకం, చిల్లర వర్తకంగా వర్గీకరించవచ్చు.

(ఎ) **టోకు వర్తకం:** వస్తువులను ఉత్పత్తిదారుల నుంచి పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి, తిరిగి వాటిని చిన్న మొత్తంలో చిల్లర వర్తకులకు అమ్మే వ్యవహారాన్ని టోకు వర్తకం అంటారు.

(బి) **చిల్లర వర్తకం:** వస్తువులను టోకు వర్తకుల నుంచి కొనుగోలు చేసి, తరువాత వాటిని స్వల్ప పరిమాణంలో వినియోగదారులకు అమ్మే వ్యవహారాన్ని చిల్లర వర్తకం అంటారు.

**2) అంతర్జాతీయ వర్తకం:–** రెండు లేదా అంతకు మించిన దేశాల వర్తకుల మధ్య, దేశ సరిహద్దులు దాటి కొనుగోలు, అమ్మకాలు జరపడాన్ని విదేశీ వర్తకం అంటారు. ఈ వర్తకాన్ని మళ్ళీ ఎగుమతి వర్తకం, దిగుమతి వర్తకం, మారు వర్తకంగా వర్గీకరించవచ్చు.

(ఎ) **ఎగుమతి వర్తకం:** స్వదేశానికి చెందిన వర్తకుడు తన వస్తువులను మరొక దేశ వర్తకుడికి లేదా ఖాతాదారునికి అమ్మినపుడు దానిని ఎగుమతి వర్తకం అంటారు.

(బి) **దిగుమతి వర్తకం:** ఒక వర్తకుడు స్వదేశంలో తన వర్తకాన్ని నిర్వహిస్తూ, మరోదేశంలో నివసిస్తున్న వర్తకుని వద్ద నుంచి వస్తువులను కొనడాన్ని దిగుమతి వర్తకం అంటారు.

(సి) **మారు వర్తకం:** ఒక దేశం నుండి వస్తువులను దిగుమతి చేసుకుని, తిరిగి వాటిని కొంత తయారీ ప్రక్రియ జరిపి లేదా జరపకుండానే ఎగుమతి చేయడాన్ని మారు వర్తకం అంటారు.

**3. దేశీయ వర్తకం, విదేశీ వర్తకంతో ఎలా విభేదిస్తుంది?**

**జ.**

| స్వదేశీ వర్తకం | విదేశీ వర్తకం |
|---|---|
| 1) దేశంలో జరిగే వర్తకాన్ని సూచిస్తుంది. | 1) ఇతర దేశాలతో జరిపే వర్తకాన్ని సూచిస్తుంది. |
| 2) ఎలాంటి నాణేల మారకంతో సంబంధం ఉండదు. | 2) నాణేల మారకంతో సంబంధం ఉంటుంది. |
| 3) ఎలాంటి ఆంక్షలు ఉండవు | 3) అనేక ఆంక్షలకు లోబడి ఉంటుంది. |
| 4) డిమాండ్, సప్లయి శక్తుల ప్రభావానికి అవకాశం ఉంటుంది. | 4) డిమాండ్, సప్లయ్ శక్తుల ప్రభావానికి అవకాశం పరిమితంగా ఉంటుంది. |
| 5) రవాణా వ్యయం, నష్ట భయాలు తక్కువగా ఉంటాయి. | 5) రవాణా వ్యయాలు, నష్టభయాలు ఎక్కువగా ఉంటాయి. |

**4. అంతర్జాతీయ వర్తకం నాలుగు ప్రయోజనాలు ఏమిటి?**

**జ. అంతర్జాతీయ వర్తకం వల్ల కలిగే ప్రయోజనాలు**

1) ఇది ఇతర దేశాలలో అధికంగా ఉన్న వనరులను దిగుమతి చేసుకోవడం వల్ల వనరులు చక్కగా వినియోగించబడతాయి.

2) ఇది అధికంగా ఉన్న వనరులను ఎగుమతి చేయడం ద్వారా వనరుల వృధాను తగ్గిస్తుంది.

3) ఇది మిగులుగా ఉన్న వస్తువులను ఇతర దేశాలకు అమ్మడానికి, కొరతగా ఉన్న వస్తువులను ఇతర దేశాల నుంచి కొనడానికి సహాయ పడుతుంది.

4) ఇది ఉద్యోగిత అవకాశాలను పెంచి, విదేశీ మారకపు రిజర్వులను అధికం చేస్తుంది.

* * * * *

అధ్యాయం **5**

# నిర్వహణ సూత్రాలు

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. స్కేలార్ చైన్**

జ. స్కేలార్ గొలుసులో చీఫ్ ఎగ్జిక్యూటివ్ స్థాయి నుంచి సంస్థలోని కనిష్ఠస్థాయి వరకు అధికారులకు సమాచారం వేగవంతంగా, సమర్థవంతంగా ప్రసారం చేయడానికి గొలుసు అవసరం.

**2. ఆదేశ ఏకత్వం**

జ. ఒక క్షేత్రస్థాయి ఉద్యోగి అతనిపై అధికారికి మాత్రమే బాధ్యుడై ఆదేశాలను పొందవలసి ఉంటుంది. అంటే ఒక ఉద్యోగి ఎక్కువమంది అధికారుల నుంచి ఆదేశాలు పొందకూడదు.

**3. ఎస్పిరిట్ డి కార్ప్స్**

జ. సిబ్బంది సమాచార సమన్వయం ద్వారా సమైక్య బలం చేకూరుతుంది.

**4. నిర్దేశ ఏకత్వం**

జ. సంస్థలోని ప్రతి వ్యక్తి సంస్థ రూపొందించిన లక్ష్యాలను సాధించే దిశగా నిర్దేశించబడి ఉండాలి. లక్ష్యాల సాధనకు సిబ్బంది బృందానికి ఒక ప్రణాళిక, ఒక అధికారి మాత్రమే ఉండాలి.

**5. కేంద్రీకరించడం**

జ. ఒక సంస్థలో అధికారం ఏ స్థాయిలో కేంద్రీకృతమయినదీ లేదా విస్తరించబడినది సూచించడం.

**6. క్రమశిక్షణ**

జ. నిర్వహణ దృష్టిలో క్రమశిక్షణ అంటే ఇతరులతో సత్సంబంధాలు కలిగి సంస్థ నియమ, నిబంధనలను పాటిస్తూ విధేయత కలిగివుండటమే.

**7. సిబ్బందీకరణ**

జ. సిబ్బందీకరణ అనగా వ్యక్తులను వివిధ స్థాయిలలోని ఉద్యోగాలలో నియమించడమే.

**8. నియంత్రణ**

జ. ఒక సంస్థ ఏర్పరచిన నియమ, నిబంధనల మేరకు ప్రతి కార్యాచరణ తగినవిధంగా నడిచేటట్లు పరిశీలించడం.

**9. POSDCORB**

జ. ఒక సంస్థ, దాని లక్ష్యాలను సాధించడానికి ప్రారంభదశగా ఈ నిర్వహణ విధులను అన్వయిస్తూ, నెరవేర్చే దిశగా సహాయాన్ని అందిస్తుంది. POSDCORB లోని అంశాలు ఏమనగా – ప్లానింగ్, వ్యవస్థీకరణ, సిబ్బందీకరణ, నిర్దేశం, సమన్వయాధికారం, నివేదిక, బడ్జెటింగ్.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. నిర్వహణ యొక్క ముఖ్య లక్షణాలను వివరించండి.**

జ. క్రింద పేర్కొన్న అంశాలను లక్షణాలుగా పేర్కొనవచ్చు.

ఎ) **ఆర్థిక కార్యకలాపాలు:** సంస్థ రూపొందించిన లక్ష్యాలను సాధించడానికి అవసరమైన ముడి సరుకు, మానవ వనరులు, మార్కెట్లు, డబ్బు, యంత్రాల లాంటివి వివిధ ప్రణాళికలను తయారుచేయడానికి సహాయకారిగా ఉంటాయి.

బి) **ఇతరులచే పూర్తి చేయిస్తుంది:** నిర్వహణలో గల అనేక పథకాల రూపకల్పనలు ఇతరులచే పూర్తి చేయిస్తుంది. ఒక పనిచేయడానికి ఇతరుల సహాయాన్ని పొందుతుంది.

సి) **సృజనాత్మక ప్రక్రియ:** నిర్వహణ అనేది ఒక సృజనాత్మక, అర్థవంతమైన సామూహిక, ప్రోత్సాహక, ప్రాతినిధ్య ప్రక్రియ. అన్నింటికంటే మించి ఒక విధాన నిర్ణయపు ప్రక్రియ.

డి) **ప్రయత్నాలను సమన్వయపరుస్తుంది:** సంస్థలోగల వ్యక్తుల, జట్టు సభ్యుల కార్యకలాపాలను సమన్వయపరచడానికి ప్రయత్నిస్తుంది.

ఇ) **లక్ష్యాల ఆధారితం:** నిర్వహణ ముఖ్య ఉద్దేశం లక్ష్యాలను సాధించడం. ఒక సంస్థ లక్ష్యం గరిష్ట లాభార్జన అయినట్లయితే దానికి తగినట్లుగా చర్యలు తీసుకుంటూ ఉండాలి.

**2. ఆదేశ ఏకత్వం, నిర్దేశ ఏకత్వం మధ్యగల తేడాలు ఏమిటి?**

జ.

| ఆధారం | ఆదేశ ఏకత్వం | నిర్దేశ ఏకత్వం |
|---|---|---|
| అర్థం | ఒక ఉద్యోగి తన పై అధికారి నుంచి మాత్రమే ఆదేశాలను పొంది అతనికే బాధ్యుడై ఉండాలి. | ప్రతి లక్ష్యానికి సంబంధించిన కార్యాలలో ఒకే ప్రణాళిక, ఒకే అధికారి లాంటి ఏర్పాట్లు ఉండాలి. |
| లక్ష్యం | ద్వంద్వ పరిశీలనలను నివారిస్తుంది. | అతిగా వ్యాప్తిచెందే కార్యాలను నివారిస్తుంది. |
| అంతర్భావం | వ్యక్తిగత ఉద్యోగిపై ప్రభావం చూపుతుంది. | సంస్థపై పూర్తి ప్రభావాన్ని చూపుతుంది. |

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. హెన్రీ ఫేయాల్ నిర్వహణ సూత్రాలను వివరించండి.**

జ. **పరిచయం –** 20వ శతాబ్దంలో ఏర్పరచిన నిర్వహణ సిద్ధాంతాలకు, సాధారణ పరిపాలన, నిర్వహణలో విజయవంతమైన అనుభవశాలి హెన్రీ ఫేయాల్. అందువల్ల ఇతన్ని నిర్వహణ పితామహుడు అని పిలుస్తారు. ఇతని నిర్వహణ సిద్ధాంతాలు కింది విధంగా ఉన్నాయి.

1. **శ్రమ విభజన:** శ్రమ విభజన వల్ల పని సులభంగాను, ఫలవంతంగాను అవుతుంది. వ్యక్తులు ఒక చిన్న పనిని పలుమార్లు చేయడం వల్ల వారిలో పనివేగం పెరిగి నైపుణ్యత వస్తుంది. దానివల్ల సంస్థ వృద్ధి సాధిస్తుంది.

2. **అధికారం, బాధ్యత సమానత్వం:** ఈ సూత్రం అధికారం, బాధ్యతలు సమానం అని తెలుపుతుంది. బాధ్యతారహితంగా అధికారాన్ని కట్టబెట్టడం ఏకపక్షమే కాకుండా అధికార దుర్వినియోగానికి దారితీస్తుంది. అదేవిధంగా బాధ్యతను కల్పించి చూపినప్పుడు తగిన అధికారాన్ని కేటాయించాలి.

3. **క్రమశిక్షణ:** నిర్వహణ దృష్టిలో క్రమశిక్షణ అంటే ఇతరులతో సత్సంబంధాలు కలిగి సంస్థ నియమనిబంధనలను పాటిస్తూ కార్మికులు, యాజమాన్యాలు ఒకరిపై ఒకరు విధేయత కలిగి ఉండటమే.

4. **ఆదేశ ఏకత్వం:** ఒక క్షేత్రస్థాయిలోని ఉద్యోగి అతని పైఅధికారికి మాత్రమే బాధ్యుడై ఆదేశాలను పొందవలసి ఉంటుంది. అందువల్ల ఒక ఉద్యోగి ఎక్కువమంది అధికారుల నుంచి ఆదేశాలు పొందకూడదు.

5. **నిర్దేశ ఏకత్వం:** ఒక కార్యానికి సంబంధించిన లక్ష్యాల స్థాపనకు సిబ్బంది బృందానికి ఒక ప్రణాళిక, ఒక అధికారి మాత్రమే ఉండాలి.

6. **వ్యక్తిగత ఆసక్తికి బదులు సాధారణ ఆసక్తి:** వ్యక్తిగత లేదా కొంతమంది వ్యక్తుల ఉమ్మడి ఆసక్తులు సంస్థాగత లక్ష్యానికి అవరోధంగా ఉండకుండా, వ్యక్తిగత ఆసక్తిని సాధారణ ఆసక్తికి అనుగుణంగా మార్చుకోవడమెంతో అవసరం.

7. **ఉద్యోగుల వేతనం చెల్లింపు:** ఉద్యోగి వేతన చెల్లింపు పద్ధతి సిబ్బంది సేవలకు అనుగుణంగా, ఉత్పాదక వృద్ధికి తోడ్పడే విధంగా ఉద్యోగులకు చెల్లించే వేతనం సంతృప్తికరంగా ఉండాలి.

8. **కేంద్రీకరించడం:** ఫేయాల్ ప్రకారం కేంద్రీకరించడం అంటే, ఒక సంస్థలో అధికారం ఏ స్థాయిలో, అధికార కేంద్రీకరణ వివిధ శ్రేణులలో ఏర్పాటును సూచించడమే.

9. **స్కేలార్ చైన్:** స్కేలార్ గొలుసులో చీఫ్ ఎగ్జిక్యూటివ్ స్థాయి నుంచి సంస్థలోని కనిష్ఠ స్థాయి వరకు అధికారులకు, గొలుసుకున్న ప్రతి లింక్ ద్వారా సమాచారం వేగవంతంగా, సమర్థవంతంగా ప్రసారం చేయడానికి గొలుసు అవసరం అని తెలుపుతుంది.

10. **ఆర్డర్:** ప్రతీ వస్తువు మరియు ప్రతి ఒక్కరూ తమతమ స్థానాలలో "సరైన వ్యక్తి సరైన స్థానంలో" అనే అర్థాన్ని తెలియజేస్తుంది.

11. **ధర్మం:** నిర్వాహకులు, క్షేత్రస్థాయి ఉద్యోగులపట్ల మంచి స్వభావంతో, విధేయత, న్యాయపరంగా వ్యవహరించినట్లయితే శ్రామికులతో సత్సంబంధాలు ఏర్పడి సంస్థ పట్ల నమ్మకంతో మెలుగుతారు.

12. **ఉద్యోగి పదవీకాల భద్రత:** ఉద్యోగి ఒకేచోట భద్రంగా పనిచేసినట్లయితే అతను సంపూర్ణ పనితీరును కనబరుస్తాడు. ఉద్యోగ భద్రత లేనట్లయితే పనిలో శ్రద్ధ లోపించి, అభద్రతా భావం సంస్థలో ఉన్న లోపాయికారి నడవడిని సూచిస్తుంది.

13. **చొరవ:** నిర్వాహకులు తమ ఉద్యోగుల పనితనంలో వీలైనంత చొరవ చూపేవిధంగా ఒక ప్రణాళికను ప్రతిపాదించి, దాన్ని అమలుపరచే విధానాన్ని చొరవ అంటాము.

14. **ఎస్ప్రిట్ డి కార్ప్స్:** ఒక సంస్థకు సంబంధించిన సత్యాలు తమ సంస్థపట్ల నమ్మకం, నిబద్ధతను కలిగివుండాలి. ఈ బలాన్ని సిబ్బంది సమాచార సమన్వయం ద్వారా సమైక్య బలాన్ని ఆదేశాల ద్వారా సాధించవచ్చు.

✻ ✻ ✻ ✻ ✻

అధ్యాయం **1**

# తరుగుదల

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. తరుగుదలను నిర్వచించండి.**

జ. కంపెనీల చట్టం, 2013, షెడ్యూలు–II ప్రకారం, తరుగుదల అనేది ఒక ఆస్తి యొక్క విలువ తగ్గించే మొత్తాన్ని దాని ఉపయోగకరమైన జీవితంపై క్రమపద్ధతిలో కేటాయించడం.

**2. ఉద్గ్రహణ అనగానేమి?**

జ. సహజ వనరులైన ఖనిజ సంపద, గనులు, క్వారీలు, నూనె బావుల నుంచి ముడి పదార్థాల్ని వెలికితీయడం వల్ల ఏర్పడే నష్టాన్ని ఉద్గ్రహణ లేదా తగ్గింపు అంటారు.

**3. లుప్తత అనగానేమి?**

జ. కొత్త ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన ఆస్తి లభ్యత లేదా మార్కెట్ డిమాండ్‌లో మార్పు మొదలైన కారణం వల్ల ప్రస్తుతం ఉపయోగంలో ఉన్న ఆస్తి పాతదై ఉపయోగంలో లేకపోవడాన్ని లుప్తత అంటారు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. తరుగుదలకు గల కారణాలను తెలపండి.**

జ. తరుగుదలకు గల కారణాలు క్రింది విధంగా తెలియజేయవచ్చు.

1. **అరుగు, తరుగు:** స్థిరాస్తులను తరుచుగా ఉపయోగించడం వల్ల దాని ఆస్తి విలువ తగ్గిపోతుంది. ఉదా: యంత్రాలు, ఫర్నిచరు.
2. **ఉద్గ్రహణ:** సహజ వనరులైన ఖనిజ సంపద, గనులు, క్వారీలు నుంచి ముడి పదార్థాల్ని వెలికితీయడం వల్ల ఏర్పడే నష్టాన్ని ఉద్గ్రహణ లేదా తగ్గింపు అంటారు.
3. **దుర్ఘటన:** అనుకోని సంఘటనల ద్వారా ఆస్తిపై స్థిరమైన నష్టం కలిగే అవకాశాలు ఉంటాయి.
4. **లుప్తత:** కొత్త ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం వల్ల ప్రస్తుతం ఉపయోగంలో ఉన్న ఆస్తి పాతదై ఉపయోగంలో లేకపోవడాన్ని లుప్తత అంటారు.

5. **కాలం గతించడం:** కౌలుకు తీసుకున్న ఆస్తులు మరియు కనిపంచని ఆస్తులు కాలం గతించడం వల్ల తరుగుదలను ఏర్పాటు చేయాలి.

6. **ధరల మార్పు:** ఆస్తుల విలువ మార్కెట్ విలువపై ఆధారపడి ఉంటుంది. ఇది ఎప్పుడూ మారుతూ ఉంటుంది.

## Depreciation Problems

**I. స్థిర వాయిదాల పద్ధతి**

**1. గ్రీష్మ ఒక యంత్రాన్ని ₹ 80,000 లకు 01.4.2018 న కొనుగోలు చేసింది. దానిపై స్థిర వాయిదాల పద్ధతి ప్రకారం 10% తరుగుదలను ఏర్పాటు చేసింది. యంత్రం ఖాతాను మూడు సంవత్సరాలకు తయారు చేయండి.**

యంత్రం ఖాతా

Dr Cr

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1.4.2018 | To బ్యాంకు ఖాతా | 80,000 | 31.3.19 | By తరుగుదల ఖాతా | 8,000 |
| | | | 31.3.19 | By తేల్చిన నిల్వ | 72,000 |
| | | 80,000 | | | 80,000 |
| 1.4.2019 | To తెచ్చిన నిల్వ | 72,000 | 31.3.20 | By తరుగుదల ఖాతా | 8,000 |
| | | | 31.3.20 | By తేల్చిన నిల్వ | 64,000 |
| | | 72,000 | | | 72,000 |
| 1.4.2020 | To తెచ్చిన నిల్వ | 64,000 | 31.3.21 | By తరుగుదల ఖాతా | 8,000 |
| | | | 31.3.21 | By తేల్చిన నిల్వ | 56,000 |
| | | 64,000 | | | 64,000 |
| 1.4.2021 | To తెచ్చిన నిల్వ | 56,000 | | | |

**Practice Problems**

2. రిషిక్ 01.4.2017 న ₹ 40,000 లకు ఒక యంత్రాన్ని కొనుగోలు చేశాడు. దానిపై తరుగుదలను 10% స్థిర వాయిదాల పద్ధతి ప్రకారం లెక్కకట్టాడు. యంత్రం ఖాతాను నాలుగు సంవత్సరాలకు చూపండి. (జ: ₹ 24,000)

3. గాయిత్రి ఒక యంత్రాన్ని 01.4.2016 న ₹ 1,00,000 లకు కొనుగోలు చేసి దానిపై స్థిర వాయిదాల పద్ధతి ప్రకారం 10% తరుగుదలను లెక్కించింది. యంత్రం ఖాతాను మూడు సంవత్సరాలకు చూపండి. (జ: ₹ 70,000)

**II. తగ్గుతున్న నిల్వల పద్ధతి**

**1. వేదాంత్ ఒక యంత్రాన్ని ₹ 10,000 లకు 1 ఏప్రిల్ 2017 న కొనుగోలు చేశాడు. దానిపై 10% తరుగుదలను తగ్గుతున్న నిల్వల పద్ధతి ప్రకారం లెక్కచేశాడు. యంత్రం ఖాతాను మూడు సంవత్సరాలకు చూపండి.**

యంత్రం ఖాతా

Dr Cr

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1.4.2017 | To బ్యాంకు ఖాతా | 10,000 | 31.3.2018 | By తరుగుదల ఖాతా | 1,000 |
| | | | 31.3.2018 | By తేల్చిన నిల్వ | 9,000 |
| | | 10,000 | | | 10,000 |
| 1.4.2018 | To తెచ్చిన నిల్వ | 9,000 | 31.3.2019 | By తరుగుదల ఖాతా | 900 |
| | | | 31.3.2019 | By తేల్చిన నిల్వ | 8,100 |
| | | 9,000 | | | 9,000 |
| 1.4.2019 | To తెచ్చిన నిల్వ | 8,100 | 31.3.2020 | By తరుగుదల ఖాతా | 810 |
| | | | 31.3.2020 | By తేల్చిన నిల్వ | 7,290 |
| | | 8,100 | | | 8,100 |
| 1.4.2020 | To తెచ్చిన నిల్వ | 7,290 | | | |

**Practice Problems**

2. ప్రణవి ఒక యంత్రాన్ని 01.4.2018 నాడు ₹ 20,000 లకు కొనుగోలు చేసింది. దానిపై తరుగుదలను తగ్గుతున్న నిల్వల పద్ధతి ప్రకారం 10% లెక్కించింది. యంత్రం ఖాతాను మూడు సంవత్సరాలకు చూపండి. (జ: ₹ 14,580)

3. ఒక ఆస్తిని చంద్రిక 01.4.2016 నాడు ₹ 40,000 లకు కొనుగోలు చేసింది. దానిపై తరుగుదలను తగ్గుతున్న నిల్వల పద్ధతి ప్రకారం 10% లెక్కిస్తూ ఆస్తి ఖాతాను మూడు సంవత్సరాలకు చూపండి. (జ: ₹ 28,160)

* * * * *

అధ్యాయం **2**

# కన్‌సైన్‌మెంట్ ఖాతాలు

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. కన్‌సైన్‌మెంట్ అంటే ఏమిటి?**

జ. ఒక ప్రదేశంలో గల అమ్మకందారుడు వివిధ ప్రదేశాలలో గల ఏజెంట్లకు సరుకులను పంపి తన తరఫున మరియు తన బాధ్యతపై అమ్మకాలు జరిపే ప్రక్రియను కన్‌సైన్‌మెంట్ అంటారు.

**2. కన్‌సైన్‌మెంట్‌లో పార్టీలు**

జ. కన్‌సైన్‌మెంట్‌పై సరుకులను పంపే వ్యక్తి కన్‌సైనార్ లేదా యజమాని అని అంటారు.

సరుకులను ఎవరికయితే పంపించడం జరుగుతుందో వారిని కన్‌సైనీ లేదా ఏజెంట్ అని అంటారు.

**3. అకౌంట్ సేల్స్**

జ. కన్‌సైనీ తాను అమ్మిన వస్తువులు చెల్లించవలసిన సొమ్ము ఖర్చులు, తీసుకున్న కమీషన్ వివరాలను తెలియజేస్తూ పంపే పట్టి.

**4. డెల్‌క్రెడరీ కమీషన్**

జ. అరువుపై వస్తువులను అమ్మినప్పుడు కన్‌సైనీ సొమ్ము వసూలుకు పూర్తి బాధ్యత వహించినందుకు అదనంగా చెల్లించే పారితోషికం.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. కన్‌సైన్‌మెంట్‌కు, అమ్మకానికి మధ్యగల తేడాలు ఏమిటి?**

జ.

| తేడాలు | కన్‌సైన్‌మెంట్ | అమ్మకాలు |
|---|---|---|
| 1. యాజమాన్యం | కన్‌సైన్‌మెంట్‌లో సరుకుపై యాజమాన్య హక్కులు కన్‌సైనార్‌కు మాత్రమే ఉంటాయి. | సరుకుపై యాజమాన్యం హక్కులు అమ్మకందారు నుంచి కొనుగోలుదారునకు బదిలీ అవుతాయి. |
| 2. సంబంధం | కన్‌సైనార్ మరియు కన్‌సైనీ మధ్య యజమాని మరియు ఏజెంట్ సంబంధం ఉంటుంది. | అమ్మకందారు మరియు కొనుగోలుదారు మధ్య రుణగ్రస్తుడు మరియు రుణదాతకు గల సంబంధం ఉంటుంది. |
| 3. సరుకు వాపసు | సరుకులు అమ్మని పక్షంలో కన్‌సైనీ సరుకును కన్‌సైనార్‌కు వాపస్ పంపించడం జరుగుతుంది. | సాధారణ పరిస్థితులలో ఒకసారి సరుకు విక్రయించిన తర్వాత వాపస్ తీసుకోబడదు. |
| 4. నష్టభయం | సరుకులకు సంబంధించినప్పుడు నష్ట భయంను కన్‌సైనార్ మాత్రమే భరించ వలసి ఉంటుంది. | సరుకులు అమ్మిన వెంటనే యాజమాన్యం హక్కులతోపాటు నష్టభయం కూడా అమ్మకందారు నుంచి కొనుగోలుదారుకు బదిలీ అవుతుంది. |
| 5. ఖర్చులు | కన్‌సైన్‌మెంట్‌కు సంబంధించిన ఖర్చులన్నింటిని కన్‌సైనార్ మాత్రమే భరిస్తాడు. | సరుకలు అమ్మిన తర్వాత సంభవించిన ఖర్చులన్నింటిని కొనుగోలుదారుడు మాత్రమే భరించవలసి ఉంటుంది. |
| 6. లాభం లేదా నష్టం | కన్‌సైన్‌మెంట్‌కు సంబంధించిన లాభ నష్టాలు కన్‌సైనార్‌కు మాత్రమే చెందుతాయి. | అమ్మకంకు సంబంధించిన లాభనష్టాలు అమ్మకందారుకే చెందుతాయి. |

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. సికింద్రాబాద్‌లోని సోని ₹ 1,00,000 ల సరుకును కన్‌సైన్‌మెంట్‌పై నిజామాబాద్‌లోని నిషితాకు పంపారు. సోని రవాణా చార్జీలు ₹ 6,000 చెల్లించి నిషితా నుంచి వచ్చిన అకౌంట్ సేల్స్ ప్రకారం మొత్తం సరుకును 1,44,000 లకు అమ్మింది. నిషితా బండి కూలి ₹ 3,000 మరియు కమీషన్ ₹ 5,000 మినహాయించుకొని మిగిలిన వాటిని బ్యాంకు డ్రాఫ్టు పంపింది. అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారుచేయండి.**

కన్‌సైన్‌మెంట్ ఖాతా

Dr Cr

| వివరాలు | చి.పు. సంఖ్య | మొత్తం | వివరాలు | చి.పు. సంఖ్య | మొత్తం |
|---|---|---|---|---|---|
| To కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకు ఖాతా | | 1,00,000 | By నిషితా ఖాతా (అమ్మకాలు) | | 1,44,000 |
| To నగదు ఖాతా | | 6,000 | | | |
| To నిషితా ఖాతా (ఖర్చులు) | | 3,000 | | | |
| To నిషితా ఖాతా (కమీషన్) | | 5,000 | | | |
| To లాభనష్టాల ఖాతా (నిల్వ) | | 30,000 | | | |
| | | 1,44,000 | | | 1,44,000 |

నిషితా ఖాతా / కన్‌సైనీ అకౌంట్

Dr Cr

| వివరాలు | చి.పు. సంఖ్య | మొత్తం | వివరాలు | చి.పు. సంఖ్య | మొత్తం |
|---|---|---|---|---|---|
| To కన్‌సైన్‌మెంట్ ఖాతా (అమ్మకాలు) | | 1,44,000 | By కన్‌సైన్‌మెంట్ ఖాతా (ఖర్చులు) | | 3,000 |
| | | | By కన్‌సైన్‌మెంట్ ఖాతా (కమీషన్) | | 5,000 |
| | | | By బ్యాంకు ఖాతా నిల్వ | | 1,36,000 |
| | | 1,44,000, | | | 1,44,000 |

Dr కన్‌సైన్‌మెంట్ మీద పంపిన సరుకు ఖాతా Cr

| వివరాలు | చి.పు. సంఖ్య | మొత్తం | వివరాలు | చి.పు. సంఖ్య | మొత్తం |
|---|---|---|---|---|---|
| To వర్తకపు ఖాతా | | 1,00,000 | By కన్‌సైన్‌మెంట్ ఖాతా | | 1,00,000 |
| | | 1,00,000 | | | 1,00,000 |

**Practice Problems**

2. హైద్రాబాద్‌లోని 'తేజ' విజయవాడలోని 'చంద్రకిరణ్'కు కన్‌సైన్‌మెంట్ పద్ధతిపై ₹ 20,000 విలువ కలిగిన సరుకును పంపడానికి 'తేజ' బండి ఖర్చులు ₹ 1,000 మరియు బీమా ₹ 2,000 చెల్లించాడు. చంద్రకిరణ్ అమ్మడానికి పెట్టిన ఖర్చులు ₹ 3,000. మొత్తం సరుకును చంద్రకిరణ్ ₹ 40,000 లకు అమ్మినాడు. అతని అమ్మకపు కమీషన్ 5%. అమ్మకాల మీద అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారుచేయండి. (జ: లాభం: 12,000, బ్యాంకు: 35,000)

3. చెన్నైలోని క్రిష్ణ ముంబయిలోని ప్రకాష్‌కు కన్‌సైన్‌మెంట్ పద్ధతిపై ₹ 60,000 విలువ కలిగిన సరుకును పంపడానికి కృష్ణ బండి ఖర్చులు ₹ 2,000 మరియు బీమా ₹ 3,000 చెల్లించాడు. ప్రకాష్ అమ్మడానికి పెట్టిన ఖర్చులు ₹ 5,000. మొత్తం సరుకును ప్రకాష్ ₹ 1,00,000 లకు అమ్మినాడు. అతని అమ్మకపు కమీషన్ 5%. అమ్మకాల మీద అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారుచేయండి. (జ: లాభం: 25,000, బ్యాంకు: 90,000)

**4. 01-01-2020 నాడు శ్రీనగర్‌లోని లత గుంటూరులోని పద్మకు ₹ 40,000 విలువ కలిగిన సరుకును కన్‌సైన్‌మెంట్‌పై పంపారు. లత బండి ఖర్చు ఇతర చిల్లర ఖర్చులకు ₹ 2,000 చెల్లించింది. 01-04-2020 నాడు పద్మకు కింది వివరాలతో అకౌంట్ సేల్స్ పంపాడు.**

**a) 1/2 వంతు సరుకును ₹ 30,000 కు అమ్మారు.**

**b) పద్మచేసిన ఖర్చులు ₹ 1,000**

**c) పద్మకు అమ్మకాలపై 5% కమీషన్ ఇవ్వాలి. sales**

**అవసరమైన ఆవర్జా ఖాతాలను చూపండి.**

కన్‌సైన్‌మెంట్ ఖాతా

Dr | Cr

| తేది | వివరాలు | చి.పు. సం. | మొత్తం | తేది | వివరాలు | చి.పు. సం. | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1-1-20 | To కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకు ఖాతా | | 40,000 | 1-4-20 | By పద్మ ఖాతా (అమ్మకాలు) | | 30,000 |
| | To నగదు ఖాతా (ఖర్చులు) | | 2,000 | 1-4-20 | By కన్‌సైన్‌మెంట్ సరుకు నిల్వ ఖాతా | | 21,000 |
| | To పద్మ ఖాతా (ఖర్చులు) | | 1,000 | | | | |
| | To పద్మ ఖాతా (కమీషన్) | | 1,500 | | | | |
| | To లాభనష్టాల ఖాతా | | 6,500 | | | | |
| | | | 51,000 | | | | 51,000 |

Dr పద్మ ఖాతా Cr

| తేది | వివరాలు | చి.పు. సం. | మొత్తం | తేది | వివరాలు | చి.పు. సం. | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1-1-20 | To కన్‌సైన్‌మెంట్ ఖాతా (అమ్మకాలు) | | 30,000 | 1-4-20 | By కన్‌సైన్‌మెంట్ ఖాతా (ఖర్చులు) | | 1,000 |
| | | | | 1-4-20 | By కన్‌సైన్‌మెంట్ ఖాతా (కమీషన్) | | 1,500 |
| | | | | 31-4-20 | By బ్యాంకు ఖాతా | | 27,500 |
| | | | 30,000 | | | | 30,000 |

Calculation consignment stock

| | | | |
|---|---|---|---|
| 1/2 of the goods unsold | : 40000 × ½ | = | 20,000 |
| Add: Expenses incurred by Latha | : 2000 × ½ | = | 1,000 |
| | | | 21,000 |

Dr కన్‌సైన్‌మెంట్ మీద పంపిన సరుకు ఖాతా Cr

| తేది | వివరాలు | చి.పు. సం. | మొత్తం | తేది | వివరాలు | చి.పు. సం. | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1-1-20 | To వర్తకపు ఖాతా | | 40,000 | 1-1-20 | By కన్‌సైన్‌మెంట్ ఖాతా | | 40,000 |
| | | | 40,000 | | | | 40,000 |

**Practice Problems**

5. హైద్రాబాద్‌లోని రాజు ఢిల్లీలోని రవికి ₹ 30,000 విలువ కలిగిన సరుకును కన్‌సైన్‌మెంట్‌పై పంపారు. రాజు బండి మరియు వివిధ ఖర్చులు క్రింద ₹ 2,000 చెల్లించాడు. రవి కింది వివరలాతో అకౌంట్ సేల్స్ పంపాడు.
   a) 50% వంతు సరుకును ₹ 22,000 లకు అమ్మాడు.
   b) రవి చేసిన ఖర్చులు ₹ 1,200
   c) రవికి అమ్మకాలపై 5% రావలసిన కమీషన్ పోను మొత్తానికి డ్రాఫ్ట్ పంపాడు.
   అవసరమైన ఆవర్జా ఖాతాలను చూపండి.

   (జ: లాభం: 3,700; ముగింపు సరుకు: 16,000; బ్యాంకు: 19,700)

6. ముంబయిలోని లక్ష్మి హైద్రాబాద్‌లోని రాణికి ₹ 80,000 విలువ కలిగిన సరుకును కన్‌సైన్‌మెంట్‌పై పంపారు. లక్ష్మి బండి మరియు వివిధ ఖర్చుల క్రింద ₹ 4,000 చెల్లించింది. రాణి కింది వివరాలతో అకౌంట్ సేల్స్ పంపింది.
   a) ½ వంతు సరుకును ₹ 60,000 లకు అమ్మారు.
   b) రాణిచేసిన ఖర్చులు ₹ 2,000
   c) రాణి అమ్మకాలపై 10% రావలసిన కమీషన్ పోను మొత్తానికి డ్రాఫ్ట్ పంపారు.
   అవసరమైన ఆవర్జా ఖాతాలను చూపండి.

   (జ: లాభం: 10,000; ముగింపు సరుకు: 42,000; బ్యాంకు: 52,000)

అధ్యాయం **3**

# లాభాపేక్ష లేని సంస్థల ఖాతాలు

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. లాభాపేక్షలేని సంస్థల అర్థాన్ని వివరించండి.**

జ. ప్రధాన ఉద్దేశం లాభార్జన కాకుండా, సభ్యులకు సేవలను అందించే సంస్థలు.

**2. విరాళాలు**

జ. వ్యక్తుల నుంచి, సంస్థల నుంచి సంస్థ నిర్వహణ కోసం స్వీకరించే మొత్తాలను విరాళాలు అంటారు. ఇవి రెండు రకాలు. (1) సాధారణ విరాళాలు, (2) ప్రత్యేక విరాళాలు.

**3. వారసత్వాలు**

జ. వీలునామా ద్వారా లాభాపేక్షలేని సంస్థలకు సంక్రమించిన మొత్తాలను వారసత్వాలు అంటారు.

**4. ప్రవేశ రుసుము**

జ. వ్యాపారేతర సంస్థలో మొదటిసారిగా ప్రవేశించినప్పుడు సభ్యులు చెల్లించే రుసుము.

**5. చందాలు**

జ. సంస్థలోని సభ్యులు క్రమంతప్పకుండా నిర్ణీత కాలపరిమితితో చెల్లించే మొత్తాలను విరాళాలు అంటారు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. మూలధన వ్యయాలకు, రాబడి వ్యయాలకు మధ్యగల తేడాలు ఏమిటి?**

జ.

| మూలధన వ్యయం | రాబడి వ్యయం |
|---|---|
| 1. ఈ వ్యయం పునరావృతం కాని స్వభావాన్ని కలిగివుంటుంది. | 1. ఈ వ్యయం పునరావృతం అయ్యే స్వభావాన్ని కలిగివుంటుంది. |
| 2. ఈ వ్యయం వల్ల కలిగే ప్రయోజనం దీర్ఘకాలానికి సమకూరుతుంది. | 2. ఈ వ్యయం వల్ల కలిగే ప్రయోజనం ఒక అకౌంటింగ్ కాలానికి సమకూరుతుంది. |

| | |
|---|---|
| 3. ఆస్తుల సేకరణకు మరియు ఆస్తులు జీవితకాలాన్ని పెంచడానికి, లాభార్జన శక్తిని పెంచడానికి అయ్యే వ్యయాలను మూలధన వ్యయాలంటారు. | 3. సంస్థ రోజువారీ కార్యక్రమాల నిర్వహణకు అయ్యే వ్యయాలను రాబడి వ్యయాలంటారు. |
| 4. ఈ వ్యయాలను ఆస్తి–అప్పుల పట్టీలో చూపిస్తారు. | 4. ఈ వ్యయాలను ఆదాయ–వ్యయాల ఖాతాలో చూపిస్తారు. |
| 5. ఈ వ్యయాలు స్వభావరీత్యా వాస్తవిక ఖాతాలు. | 5. ఈ వ్యయాలు స్వభావరీత్యా నామమాత్రపు ఖాతాలు. |
| 6. సాధారణంగా ఈ వ్యయాలు పెద్ద మొత్తంలో ఉంటాయి. | 6. సాధారణంగా ఈ వ్యయాలు చిన్న మొత్తంలో ఉంటాయి. |

**2. వసూళ్ళు–చెల్లింపుల ఖాతాకు, ఆదాయ–వ్యయాల ఖాతాకు మధ్యగల తేడాలను వివరించండి.**

జ.

| వసూళ్ళు–చెల్లింపుల ఖాతా | ఆదాయ–వ్యయాల ఖాతా |
|---|---|
| 1. ఇది వాస్తవిక ఖాతా. | 1. ఇది నామమాత్రపు ఖాతా. |
| 2. వసూళ్ళన్నింటిని డెబిట్ చేయాలి. చెల్లింపులన్నింటినీ క్రెడిట్ చేయాలి. | 2. వ్యయాలను, నష్టాలను డెబిట్ చేయాలి. ఆదాయాలను, లాభాలను క్రెడిట్ చేయాలి. |
| 3. నగదు, బ్యాంకు వ్యవహారాల సారాంశాన్ని తెలియజేస్తుంది. | 3. ప్రస్తుత సంవత్సర కాలంలో ఆర్జించిన ఆదాయాలు, వెచ్చించిన వ్యయాల సారాంశాన్ని తెలియజేస్తుంది. |
| 4. ఈ ఖాతా నగదు, బ్యాంకు ప్రారంభ నిల్వలను సూచిస్తుంది. | 4. ఈ ఖాతాకు ప్రారంభ నిల్వ ఉండదు. |
| 5. ఈ ఖాతా నగదు, బ్యాంకు ముగింపు నిల్వను సూచిస్తుంది. | 5. ఈ ఖాతా ముగింపు ద్వారా "మిగులు" లేదా "లోటు"ను తెలుసుకోవచ్చు. |
| 6. పెట్టుబడి, రాబడి అంశాలు ఏవైనా నగదు వసూళ్ళు, చెల్లింపులు నమోదు చేస్తారు. | 6. కేవలం రాబడి వ్యయాలను, రాబడి ఆదాయాలను మాత్రమే నమోదు చేస్తారు. |
| 7. ఎలాంటి సర్దుబాట్లు ఉండవు. | 7. గత సంవత్సరానికి, భవిష్యత్తు సంవత్సరానికి సంబంధించిన రాబడి ఆదాయ, వ్యయాలను సర్దుబాటు చేస్తారు. |

# దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**వసూళ్లు-చెల్లింపుల ఖాతాపై లెక్కలు**

**1. కింద ఇచ్చిన సమాచారం నుంచి 31.03.2020 సంవత్సరాంతానికి వసూళ్ళు-చెల్లింపుల ఖాతాను తయారు చేయండి.**

| | ₹ |
|---|---|
| బ్యాంకు నిల్వ (01-04-2019) | 6,000 |
| నగదు నిల్వ (1-04-2019) | 4,000 |
| చందాలు | 20,000 |
| ప్రవేశ రుసుము | 5,000 |
| జీతాలు | 8,650 |
| చెల్లించిన అద్దె | 4,500 |
| ఫర్నిచర్ కొనుగోలు | 9,200 |
| క్రికెట్ బ్యాట్స్, బంతులు | 5,300 |
| పాత క్రికెట్ బ్యాట్స్ అమ్మకం | 1,200 |
| జీవిత సభ్యత్వ రుసుము | 7,500 |
| విద్యుత్ ఛార్జీలు | 2,800 |
| తపాలా | 1,750 |
| వేతనాలు | 2,000 |
| ముద్రణ, స్టేషనరి | 2,800 |
| టోర్నమెంటు నిధి | 7,500 |
| టోర్నమెంటు ఖర్చులు | 8,500 |

జ. 31.03.2020 నాటితో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు-చెల్లింపుల ఖాతా

Dr Cr

| వసూళ్ళు | | మొత్తం ₹ | చెల్లింపులు | మొత్తం ₹ |
|---|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ (1-4-2019) | | | By జీతాలు | 8,650 |
| బ్యాంకు | 6,000 | | By చెల్లించిన అద్దె | 4,500 |
| నగదు | 4,000 | 10,000 | By ఫర్నిచర్ | 9,200 |
| To ప్రవేశ రుసుము | | 5,000 | By క్రికెట్ బ్యాట్స్, బంతులు | 5,300 |
| To పాత క్రికెట్ బ్యాట్స్ అమ్మకం | | 1,200 | By విద్యుత్ ఛార్జీలు | 2,800 |
| To చందాలు | | 20,000 | By తపాలా | 1,750 |
| To జీవిత సభ్యత్వ రుసుము | | 7,500 | By వేతనాలు | 2,000 |
| To టోర్నమెంటు నిధి | | 7,500 | By ముద్రణ, స్టేషనరి | 2,800 |
| | | | By టోర్నమెంటు ఖర్చులు | 8,500 |
| | | | By తేల్చిన నిల్వ | 5,700 |
| | | 51,200 | | 51,200 |
| To తెచ్చిన నిల్వ (1-4-2020) | | 5,700 | | |

**Practice Problems**

1. క్రింద ఇచ్చిన సమాచారం నుంచి వసూళ్ళు–చెల్లింపుల ఖాతాను తయారుచేయండి.

| | ₹ |
|---|---|
| ప్రారంభ చేతిలో నగదు నిల్వ | 1,500 |
| ప్రారంభ బ్యాంకు నిల్వ | 4,500 |
| వసూలైన చందాలు | 8,000 |
| వినోదాల కోసం వసూళ్ళు | 4,000 |
| వసూలైన ప్రవేశ రుసుము | 2,000 |
| కంప్యూటర్ కొనుగోలు | 3,000 |
| టోర్నమెంటు ఖర్చులు | 3,000 |
| వినోదాల కోసం ఖర్చులు | 1,800 |
| మ్యాగజైన్లు | 1,200 |
| జీతాల చెల్లింపు | 1,200 |
| అద్దె చెల్లింపు | 4,000 |
| ముగింపు చేతిలో నగదు నిల్వ | 1,800 |

2. ఈ క్రింద ఇచ్చిన వివరాల నుంచి 31.3.2020 నాటితో అంతమయ్యే సంవత్సరానికి 'ఆఫీసర్స్ క్లబ్' వారి వసూళ్ళు–చెల్లింపుల ఖాతాను తయారుచేయండి.

| | ₹ |
|---|---|
| ప్రారంభ చేతిలో నగదు నగదు | 1,400 |
| ప్రారంభ బ్యాంకు నగదు | 3,400 |
| వసూలైన చందాలు | 25,000 |
| వసూలైన విరాళాలు | 7,000 |
| గౌరవార్థక చెల్లింపులు | 6,000 |
| చెల్లించిన అద్దె | 3,000 |
| టోర్నమెంట్ ఖర్చులు | 1,000 |
| వాటాల కొనుగోలు | 5,000 |
| వసూలైన ప్రవేశ రుసుము | 2,600 |
| ఇంటర్నెట్ కోసం చెల్లింపు | 1,500 |
| విద్యుత్ ఛార్జీలు | 500 |
| మరమ్మత్తులు, నిర్వహణ | 400 |
| స్టేషనరి | 500 |
| తపాల | 1,000 |
| భోజన ఖర్చులు | 1,500 |
| ముగింపు చేతిలో నగదు నిల్వ | 400 |

**ఆదాయ-వ్యయాల ఖాతాపై లెక్కలు**

**1. 31.3.2020 నాటితో అంతమయ్యే సంవత్సరానికి కింద ఇచ్చిన వసూళ్ళు-చెల్లింపుల ఖాతానుంచి ఆదాయ-వ్యయాల ఖాతాను తయారుచేయండి.**

Dr Cr

| వసూళ్ళు | మొత్తం ₹ | చెల్లింపులు | మొత్తం ₹ |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 5,000 | By ఫర్నిచర్ | 11,000 |
| To విరాళాలు | 35,000 | By అద్దె, పన్నులు | 5,300 |
| To సభ్యత్వ రుసుము | 1,200 | By జీతాలు | 5,800 |
| To ప్రవేశ రుసుము | 1,500 | By ముద్రణ, స్టేషనరి | 2,200 |
| To చందాలు | | By ఉపకార వేతనాల చెల్లింపు | 3,000 |
| సంవత్సరం 2018-19 | 1,400 | By వార్తా పత్రికలు, మ్యాగజైన్లు | 900 |
| సంవత్సరం 2019-20 | 7,500 | By ప్రభుత్వ బాండ్లు | 8,000 |
| సంవత్సరం 2020-21 | 1,000 | By పుస్తకాలు కొనుగోలు | 10,000 |
| To ఫర్నిచర్ అమ్మకం | 1,650 | By తేల్చిన నిల్వ | 8,850 |
| (అమ్మిన ఫర్నిచర్ విలువ 2000) | | | |
| To పెట్టుబడులపై వడ్డీ | 800 | | |
| | 55,050 | | 55,050 |

**అదనపు సమాచారం**

1. 2019-20 సంవత్సరానికి ఇంకా కావలసిన చందాలు : ₹ 2,500
2. ముందుగా చెల్లించిన అద్దె : ₹ 1,300
3. చెల్లించవలసిన స్టేషనరి బిల్లు : ₹ 300
4. విరాళాలను మూలధనీకరించాలి.

జ. 31.03.2020 నాటితో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ-వ్యయాల ఖాతా

Dr Cr

| వ్యయాలు | | మొత్తం ₹ | ఆదాయాలు | | మొత్తం ₹ |
|---|---|---|---|---|---|
| To అద్దె, పన్నులు | 5300 | | By చందాలు (2019-20) | 7500 | |
| (–) ముందుగా చెల్లించిన అద్దె | 1300 | 4,000 | (+) రావలసిన చందాలు | 2500 | 10,000 |
| To జీతాలు | | 5,800 | By సభ్యత్వ రుసుము | | 1,200 |
| To ప్రింటింగ్ & స్టేషనరి | 2200 | | By ప్రవేశ రుసుము | | 1,500 |
| (+) చెల్లించాల్సింది | 300 | 2,500 | By పెట్టుబడులపై వడ్డీ | | 800 |
| To ఉపకార వేతనాలు | | 3,000 | By లోటు | | 3,050 |
| To వార్తాపత్రికలు, మ్యాగజైన్లు | | 900 | (ఆదాయంపై వ్యయం మిగులు) | | |
| To ఫర్నిచర్ అమ్మకంపై నష్టం | | | | | |
| (2000-1650) | | 350 | | | |
| | | 16,550 | | | 16,550 |

**Practice Problems**

1. కింద ఇచ్చిన వసూళ్ళు-చెల్లింపుల ఖాతా నుంచి ఆదాయ-వ్యయాల ఖాతాను తయారుచేయండి.

Dr | | | Cr

| వసూళ్ళు | మొత్తం ₹ | చెల్లింపులు | మొత్తం ₹ |
|---|---|---|---|
| To చందాలు | 15,000 | By భూమి | 30,000 |
| To విరాళాలు | 50,000 | By భవనాలు | 40,000 |
| To వారసత్వాలు | 10,000 | By ఫర్నిచర్ | 10,000 |
| To ప్రవేశ రుసుము | 5,000 | By ఆట వస్తువులు | 11,500 |
| To జీవిత సభ్యత్వ రుసుము | 3,000 | By ఆటలకోసం ఖర్చులు | 6,000 |
| To ఆటలపై ఆదాయం | 17,000 | By సాధారణ ఖర్చులు | 2,000 |
| To వివిధాలు | 5,000 | By మ్యాగజైన్లు | 2,000 |
| To పాత వార్తాపత్రికల అమ్మకం | 500 | By తేల్చిన నిల్వ | 4,000 |
| | 1,05,500 | | 1,05,500 |

**అదనపు సమాచారం**

1. విరాళాలు, వారసత్వాలు, జీవిత సభ్యత్వ రుసుమును సగభాగం మూలధనీకరించాలి.
2. ప్రస్తుత సంవత్సరానికి ఇంకా రావలసిన చందాలు ₹ 5,000
3. ఆట వస్తువులు, ఫర్నిచర్‌పై 10% తరుగుదలను ఏర్పాటుచేయండి.

2. కింద ఇచ్చిన సమాచారం నుంచి 31.03.2020 నాటితో అంతమయ్యే సంవత్సరానికి 'హైదరాబాదు క్రికెట్ క్లబ్' వారి ఆదాయ-వ్యయాల ఖాతాను తయారుచేయండి.

Dr | | | Cr

| వసూళ్ళు | మొత్తం ₹ | చెల్లింపులు | మొత్తం ₹ |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 9,200 | By జీతాలు | 8,000 |
| To చందాలు | 27,000 | By గడ్డికోత యంత్రం | 4,000 |
| To టోర్నమెంటు నిధి | 10,000 | By అద్దె | 1,800 |
| To వారసత్వాలు | 6,000 | By సాధారణ ఖర్చులు | 14,000 |
| To ప్రవేశ రుసుము | 1,000 | By టోర్నమెంటు ఖర్చులు | 4,000 |
| To గ్రౌండు కోసం విరాళం | 16,000 | By ఆఫీసు ఖర్చులు | 9,000 |
| To గడ్డి అమ్మకం | 800 | By ఆట వస్తువుల కొనుగోలు | 6,000 |
| | | By తేల్చిన నిల్వ | 23,200 |
| | 70,000 | | 70,000 |

**అదనపు సమాచారం**

1. వసూలైన చందాలలో ₹ 2,200 గత సంవత్సరానికి సంబంధించిన చందాలు కలిసివున్నాయి.
2. రావలసిన చందాలు ₹ 1,000
3. గడ్డికోత యంత్రంపై ₹ 300 తరుగుదల ఏర్పాటు చేయండి.
4. ఆట వస్తువుల ప్రారంభ నిల్వ ₹ 4,000, ముగింపు నిల్వ ₹ 7,500.

అధ్యాయం **4**

# భాగస్తుని ప్రవేశం

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. పునర్మూల్యాంకన ఖాతా అంటే ఏమిటి?**

జ. భాగస్వామ్య సంస్థలో కొత్త భాగస్తుడు చేరినపుడు, ఆస్తి–అప్పుల విలువలలో పెరుగుదల వలనగాని, తరుగుదల వలనగాని కొత్త భాగస్తుడు లాభపడడంగానీ, నష్టపడడంగాని జరుగకూడదు. ఆస్తి, అప్పుల విలువలలో మార్పులను నమోదుచేసే ఖాతాను పునర్మూల్యాంకన ఖాతా అంటారు.

**2. గుడ్‌విల్ అంటే ఏమిటి?**

జ. గుడ్‌విల్ అనేది కంటికి కనిపించని ఆస్తి. ఇది ఒక సంస్థ సంపాదించిన పేరు ప్రతిష్టలను తెలియజేస్తుంది.

**3. త్యాగాల నిష్పత్తి అంటే ఏమిటి?**

జ. భాగస్వామ్య సంస్థలో కొత్త భాగస్తుడు చేరినపుడు, పాత భాగస్తులు వారి వాటా లాభాల్లో కొంత భాగాన్ని కొత్త భాగస్తుని కోసం త్యాగం చేస్తారు.

త్యాగాల నిష్పత్తి = పాత నిష్పత్తి – కొత్త నిష్పత్తి

**4. X, Y లు 3:2 నిష్పత్తిలో లాభనష్టాలను పంచుకొంటున్న భాగస్తులు. సంస్థ లాభాలలో 1/5 వంతు వాటా ఇచ్చి Z ను భాగస్తునిగా చేర్చుకోవడానికి నిశ్చయించారు. X, Y, Z ల కొత్త లాభనష్టాల నిష్పత్తిని కనుక్కోండి.**

జ. సంస్థ మొత్తం లాభం 1.

ఇందులో 1/5 వంతు Z కు ఇవ్వడమైనది, మిగిలిన లాభం $1-\frac{1}{5}=\frac{4}{5}$

X, Y ల పాత లాభనష్టాల నిష్పత్తి 3:2 అనగా. $\frac{3}{5}:\frac{2}{5}$

కొత్త లాభనష్టాల నిష్పత్తి = మిగిలిన లాభం × భాగస్తుని పాత లాభనష్టాల నిష్పత్తి

X యొక్క కొత్త లాభనష్టాల నిష్పత్తి = $\frac{4}{5}\times\frac{3}{5}=\frac{12}{25}$

Y యొక్క కొత్త లాభనష్టాల నిష్పత్తి = $\frac{4}{5}\times\frac{2}{5}=\frac{8}{25}$

Z యొక్క కొత్త లాభనష్టాల నిష్పత్తి = $\frac{1}{5} \times \frac{5}{5} = \frac{5}{25}$

X, Y, Z యొక్క కొత్త లాభనష్టాల నిష్పత్తి $\frac{12}{25} : \frac{8}{25} : \frac{5}{25}$ అనగా 12:8:5.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. నిహారిక, వర్షిక భాగస్తులు. వారు లాభనష్టాలను వరుసగా 3:2 నిష్పత్తిలో పంచుకొంటున్నారు. 31 మార్చి 2021 నాటి వారి ఆస్తి, అప్పుల పట్టి క్రింది విధంగా ఉంది.**

| అప్పులు | మొత్తం ₹ | ఆస్తులు | మొత్తం ₹ |
|---|---|---|---|
| వివిధ రుణదాతలు | 20,000 | నగదు | 5,000 |
| చెల్లింపు బిల్లులు | 5,000 | రుణగ్రస్తులు | 20,000 |
| సాధారణ నిధి | 10,000 | సరుకు | 10,000 |
| మూలధనం: | | ఫర్నిచర్ | 10,000 |
| నిహారిక | 20,000 | భవనాలు | 25,000 |
| వర్షిక | 15,000 | | |
| | 70,000 | | 70,000 |

1 ఏప్రిల్ 2021 నాడు, వారు స్మిరను 1/5 వ వంతు వాటాకుగాను భాగస్తురాలిగా క్రింది షరతులతో చేర్చుకున్నారు.

a) స్మిర రూ. 20,000/- మూలధనంగాను, రూ. 10,000/- గుడ్‌విల్‌గా తీసుకురావాలి.

b) ఫర్నిచర్ విలువలను 10% తగ్గించాలి.

c) రుణగ్రస్తులపై 5% రానిబాకీలపై ఏర్పాటు చేయాలి.

d) భవనాల విలువలను 20% పెంచాలి.

అవసరమైన ఆవర్జా ఖాతాలు తయారుచేసి, కొత్త సంస్థ యొక్క ఆస్తి, అప్పుల పట్టీని చూపండి.

జ. ఆవర్జా ఖాతాలు

Dr పునర్మూల్యాంకన ఖాతా Cr

| తేది | వివరాలు | చి.పు. | మొత్తం | తేది | వివరాలు | చి.పు. | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| | To ఫర్నిచర్ ఖాతా | | 1,000 | | By Building a/c | | 5,000 |
| | To రానిబాకీలపై ఏర్పాటు ఖాతా | | 1,000 | | | | |
| | To నిహారిక మూలధన ఖాతా $\left(3000 \times \frac{3}{5}\right)$ | | 1,800 | | | | |
| | To వర్షిక మూలధన ఖాతా $\left(3000 \times \frac{2}{5}\right)$ | | 1,200 | | | | |
| | | | 5,000 | | | | 5,000 |

Dr **మూలధనం ఖాతాలు** Cr

| వివరాలు | నిహారిక మొత్తం రూ. | వర్షిక మొత్తం రూ. | స్మిర మొత్తం రూ. | వివరాలు | నిహారిక మొత్తం రూ. | వర్షిక మొత్తం రూ. | స్మిర మొత్తం రూ. |
|---|---|---|---|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | 33,800 | 24,200 | 20,000 | By తెచ్చిన నిల్వ | 20,000 | 15,000 | – |
| | | | | By గుడ్‌విల్ ఖాతా | 6,000 | 4,000 | – |
| | | | | By సాధారణ నిధి ఖాతా | 6,000 | 4,000 | – |
| | | | | By పునర్మూల్యాంకన ఖాతా | 1,800 | 1,200 | – |
| | | | | By నగదు ఖాతా | – | – | 20,000 |
| | 33,800 | 24,200 | 20,000 | | 33,800 | 24,200 | 20,000 |
| | | | | By తెచ్చిన నిల్వ | 33,800 | 24,200 | 20,000 |

Dr గుడ్‌విల్ ఖాతా Cr

| తేది | వివరాలు | చి.పు. సం. | మొత్తం | తేది | వివరాలు | చి.పు. సం. | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| | To నిహారిక మూలధనం ఖాతా | | 6,000 | | By నగదు ఖాతా | | 10,000 |
| | To వర్షిక మూలధనం ఖాతా | | 4,000 | | | | |
| | | | 10,000 | | | | 10,000 |

Dr నగదు ఖాతా Cr

| తేది | వివరాలు | చి.పు. సం. | మొత్తం | తేది | వివరాలు | చి.పు. సం. | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| | To తెచ్చిన నిల్వ | | 5,000 | | By తేల్చిన నిల్వ | | 35,000 |
| | To స్మిర మూలధనం ఖాతా | | 20,000 | | | | |
| | To గుడ్‌విల్ ఖాతా | | 10,000 | | | | |
| | | | 35,000 | | | | 35,000 |
| | To తెచ్చిన నిల్వ | | 35,000 | | | | |

ఏప్రిల్ 1, 2021 నాటి నిహారిక, వర్షిక, స్మిరల ఆస్తి, అప్పుల పట్టీSmira as on 1st April 2021

| అప్పులు | మొత్తం ₹ | ఆస్తులు | | మొత్తం ₹ |
|---|---|---|---|---|
| వివిధ రుణదాతలు | 20,000 | నగదు | 35,000 | |
| చెల్లింపు బిల్లులు | 5,000 | రుణగ్రస్తులు | 20,000 | |
| | | తీ: రానిబాకీలపై ఏర్పాటు | 1,000 | 19,000 |
| మూలధనం: | | సరుకు | | 10,000 |
| నిహారిక | 33,800 | ఫర్నిచర్ | 10,000 | |
| వర్షిక | 24,200 | తీ.: తరుగుదల 10% | 1,000 | 9,000 |
| స్మిర | 20,000 | భవనాలు | 25,000 | |
| | | కూ: పెరుగుదల 20% | 5,000 | 30,000 |
| | 1,03,000 | | | 1,03,000 |

**Practice Problems**

2. నరేష్, హరేష్ భాగస్తులు. వారు లాభనష్టాలను వరుసగా 2:3 నిష్పత్తిలో పంచుకుంటున్నారు. 31 మార్చి 2020 నాటి వారి ఆస్తి, అప్పుల పట్టి క్రింది విధంగా ఉంది.

| అప్పులు | మొత్తం ₹ | ఆస్తులు | మొత్తం ₹ |
|---|---|---|---|
| వివిధ రుణదాతలు | 30,000 | నగదు | 10,000 |
| చెల్లింపు బిల్లులు | 10,000 | రుణగ్రస్తులు | 30,000 |
| సాధారణ నిధి | 20,000 | సరుకు | 15,000 |
| మూలధనం: | | ఫర్నిచర్ | 20,000 |
| నరేష్ | 30,000 | భవనాలు | 25,000 |
| హరేష్ | 20,000 | | |
| | 1,10,000 | | 1,10,000 |

1 ఏప్రిల్ 2020 నాడు వారు సతీష్‌ను 1/5 వంతు వాటాకు గాను భాగస్తునిగా క్రింది షరతులతో చేర్చుకున్నారు.

a) సతీష్ రూ. 30,000/- మూలధనంగాను, రూ. 20,000/- గుడ్‌విల్‌గా తీసుకురావాలి.

b) ఫర్నిచర్ విలువను 10% తగ్గించాలి.

c) రుణగ్రస్తులపై 5% రానిబాకీలకై ఏర్పాటు చేయాలి.

d) భవనాలు విలువను 20% పెంచాలి.

అవసరమైన అవర్జా ఖాతాలు తయారుచేసి, కొత్త సంస్థ యొక్క ఆస్తి, అప్పుల పట్టీని చూపండి.

3. రాఘవ, శేఖర్ భాగస్తులు. వారు లాభనష్టాలను వరుసగా 3:2 నిష్పత్తిలో పంచుకొంటున్నారు. 31 మార్చి 2021 నాటి వారి ఆస్తి అప్పుల పట్టిక క్రింది విధంగా ఉంది.

| అప్పులు | మొత్తం ₹ | ఆస్తులు | మొత్తం ₹ |
|---|---|---|---|
| వివిధ రుణదాతలు | 15,000 | బ్యాంకు / నగదు | 15,000 |
| చెల్లించవలసిన ఖర్చులు | 20,000 | వివిధ రుణగ్రస్తులు | 30,000 |
| సాధారణ నిధి | 20,000 | యంత్రాలు | 25,000 |
| మూలధనం: | | పెట్టుబడులు | 35,000 |
| రాఘవ | 50,000 | భూమి, భవనాలు | 40,000 |
| శేఖర్ | 40,000 | | |
| | 1,45,000 | | 1,45,000 |

1 ఏప్రిల్ 2021 నాడు, వారు సంపత్‌ను 1/5 వంతు వాటాకు గాను భాగస్తునిగా క్రింది షరతులతో చేర్చుకున్నారు.

a) సంపత్ రూ. 40,000/- మూలధనంగాను, రూ. 20,000/- గుడ్‌విల్‌గా తీసుకురావాలి.

b) యంత్రాల విలువలను 10% తగ్గించాలి.

c) రుణగ్రస్తులపై 5% రానిబాకీలకై ఏర్పాటు చేయాలి.

d) భూమి, భవనాల విలువను 20% పెంచాలి.

అవసరమైన ఆవర్జా ఖాతాలు తయారుచేసి, కొత్త సంస్థ యొక్క ఆస్తి, అప్పుల పట్టీని చూపండి.

## భాగస్తుని విరమణ

**1. విజయ్, సాయి మరియు శ్రీనులు భాగస్తులు. వారు లాభనష్టాలను వరుసగా 2:1:1 నిష్పత్తిలో పంచుకుంటున్నారు. 31 మార్చి 2021 నాటి ఆస్తి-అప్పుల పట్టీ ఈ విధంగా ఉంది.**

| అప్పులు | మొత్తం ₹ | ఆస్తులు | మొత్తం ₹ |
|---|---|---|---|
| ఋణదాతలు | 25,000 | నగదు | 10,000 |
| చెల్లించవలసిన ఖర్చులు | 5,000 | ఋణగ్రస్తులు | 30,000 |
| సాధారణ రిజర్వు | 10,000 | ఫర్నిచరు | 20,000 |
| మూలధనం ఖాతాలు: | | యంత్రాలు | 25,000 |
| విజయ్ | 40,000 | భవనాలు | 35,000 |
| సాయి | 20,000 | | |
| శ్రీను | 20,000 | | |
| | 1,20,000 | | 1,20,000 |

పై తేదీనాడు శ్రీను వ్యాపారం నుంచి విరమించుకొన్నాడు. భాగస్తుల మధ్య ఈ అంగీకారం కుదిరింది.

a) యంత్రాలను రూ. 23,000 గా, భవనాలను రూ. 40,000 గా విలువ కట్టడమైంది.
b) ఫర్నిచరుపై 10% తరుగుదలకై ఏర్పాటు చేయాలి.
c) చెల్లించివలసిన ఖర్చులలో రూ. 1000 చెల్లించనవసరం లేదు.
d) సంస్థ గుడ్‌విల్‌ను రూ. 20,000 గా నిర్ణయించారు.
e) శ్రీనుకి చెల్లింపు చేయడానికిగాను, విజయ్, సాయి రూ. 20,000, రూ. 10,000 అదనపు మూలధనంగా నగదు తీసుకురావాలి.

అవసరమైన చిట్టా పద్దులు రాసి, ఆవర్జా ఖాతాలను తయారుచేసి సంస్థ కొత్త ఆస్తి-అప్పుల పట్టీని చూపండి.

జ. చిట్టా పద్దులు

Dr పునర్మూల్యాంకన ఖాతా Cr

| తేది | వివరాలు | మొత్తం | తేది | వివరాలు | మొత్తం |
|---|---|---|---|---|---|
| | To యంత్రాల ఖాతా | 2,000 | | By భవనాల ఖాతా | 5,000 |
| | To ఫర్నిచర్ ఖాతా | 2,000 | | By చెల్లించవలసిన ఖర్చుల ఖాతా | 1,000 |
| | To విజయ్ మూలధన ఖాతా 1000 | | | | |
| | To సాయి మూలధన ఖాతా 500 | | | | |
| | To శ్రీను మూలధన ఖాతా 500 | 2,000 | | | |
| | | 6,000 | | | 6,000 |

Dr గుడ్‌విల్ ఖాతా Cr

| తేది | వివరాలు | మొత్తం | తేది | వివరాలు | మొత్తం |
|---|---|---|---|---|---|
| | To విజయ్ మూలధన ఖాతా | 10,000 | | By తేల్చిన నిల్వ | 20,000 |
| | To సాయి మూలధన ఖాతా | 5,000 | | | |
| | To శ్రీను మూలధన ఖాతా | 5,000 | | | |
| | | 20,000 | | | 20,000 |
| | To తెచ్చిన నిల్వ | 20,000 | | | |

Dr నగదు ఖాతా Cr

| తేది | వివరాలు | మొత్తం | తేది | వివరాలు | మొత్తం |
|---|---|---|---|---|---|
| | To తెచ్చిన నిల్వ | 10,000 | | By శ్రీను మూలధన ఖాతా | 28,000 |
| | To విజయ్ మూలధన ఖాతా | 20,000 | | By తేల్చిన నిల్వ | 12,000 |
| | To సాయి మూలధన ఖాతా | 10,000 | | | |
| | | 40,000 | | | 40,000 |
| | To తెచ్చిన నిల్వ | 12,000 | | | |

Dr మూలధన ఖాతా Cr

| వివరాలు | విజయ్ మొత్తం | సాయి మొత్తం | శ్రీను మొత్తం | వివరాలు | విజయ్ మొత్తం | సాయి మొత్తం | శ్రీను మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| To నగదు ఖాతా | – | – | 28,000 | By తెచ్చిన నిల్వ | 40,000 | 20,000 | 20,000 |
| To తేల్చిన నిల్వ | 76,000 | 38,200 | – | By గుడ్‌విల్ ఖాతా | 10,000 | 5,000 | 5,000 |
| | | | | By పునర్మూల్యాంకన ఖాతా | 1,000 | 500 | 500 |
| | | | | By సాధారణ రిజర్వ్ ఖాతా | 5,000 | 2,500 | 2,500 |
| | | | | By నగదు ఖాతా | 20,000 | 10,000 | – |
| | 76,000 | 38,200 | 28,000 | | 76,000 | 38,200 | 28,000 |
| | | | | By తెచ్చిన నిల్వ | 76,000 | 38,200 | – |

మార్చి 31, 2021 నాటి విజయ్, సాయిల ఆస్తి-అప్పుల పట్టీ

| అప్పులు | మొత్తం ₹ | ఆస్తులు | | మొత్తం ₹ |
|---|---|---|---|---|
| ఋణదాతలు | 25,000 | నగదు | | 12,000 |
| చెల్లించవలసిన ఖర్చులు | 4,000 | ఋణగ్రస్తులు | | 30,000 |
| (5000 – 1000) | | ఫర్నిచర్ | 20,000 | |
| మూలధనం : | | (–) తరుగుదల | 2,000 | 18,000 |
| విజయ్ మూలధన ఖాతా | 76,000 | యంత్రాలు | 25,000 | |
| సాయి మూలధన ఖాతా | 38,000 | (–) తరుగుదల | 2,000 | 23,000 |
| | | భవనాలు | 35,000 | |
| | | (+) పెరుగుదల | 5,000 | 40,000 |
| | | గుడ్‌విల్ | | 20,000 |
| | 1,43,000 | | | 1,43,000 |

**Practice Problems**

1. తేజ, రిషి, రిత్విక్ భాగస్తులు. వారు లాభనష్టాలను వరుసగా 3:2:2 నిష్పత్తిలో పంచుకొంటున్నారు. 31 మార్చి 2021 నాటి వారి ఆస్తి-అప్పుల పట్టీ ఈ విధంగా ఉంది.

| అప్పులు | మొత్తం ₹ | ఆస్తులు | మొత్తం ₹ |
|---|---|---|---|
| మూలధన ఖాతాలు | | బ్యాంకులో నగదు | 20,000 |
| తేజ | 30,000 | సరుకు | 15,000 |
| రిషి | 20,000 | ఋణగ్రస్తులు | 30,000 |
| రిత్విక్ | 20,000 | ఫర్నిచర్ | 12,000 |
| వర్తకపు ఋణదాతలు | 25,000 | భవనాలు | 50,000 |
| చెల్లింపు బిల్లులు | 15,000 | మోటారు కారు | 25,000 |
| సాధారణ రిజర్వు | 28,000 | | |
| లాభనష్టాల ఖాతా | 14,000 | | |
| | 1,52,000 | | 1,52,000 |

పై తేదీనాడు రిత్విక్ వ్యాపారం నుంచి వైదొలిగాడు. తేజ, రిషిలు వ్యాపారాన్ని కొనసాగించడానికి నిర్ణయించారు. భాగస్తులు ఈక్రింది విధంగా అంగీకారం ఏర్పరచుకొన్నారు.

a) సంస్థ గుడ్‌విల్‌ను రూ. 56,000 గా నిర్ణయించారు.

b) స్టాకు, మోటారు వాహనంపై 10% తరుగుదల ఏర్పాటు చేయాలి.

c) రానిబాకీలకై రూ. 1,000 ఏర్పాటు చేయాలి.

d) భవనాల విలువలను 15% పెంచాలి.

e) వర్తక ఋణదాతలను 300 తగ్గించాలి.

రిత్విక్‌కు చెల్లించవలసిన మొత్తంలో 18,800 తక్షణం చెల్లించి మిగిలిన మొత్తాన్ని అతని అప్పుల ఖాతాకు మళ్ళించాలి.

అవసరమైన చిట్టాపద్దులు రాసి, ఆవర్జా ఖాతాలు తయారుచేసి తేజ, రిషిల ఆస్తి-అప్పుల పట్టీ చూపండి.

2. వెంకట్, సాయి, చందులు భాగస్తులు. వారు లాభనష్టాలను సమానంగా పంచుకొంటారు. మార్చి 31, 2021 నాటి వారి ఆస్తి-అప్పుల పట్టీ కిందివిధంగా ఉంది.

ఆస్తి-అప్పుల పట్టీ

| అప్పులు | మొత్తం ₹ | ఆస్తులు | మొత్తం ₹ |
|---|---|---|---|
| వర్తక ఋణదాతలు | 25,000 | నగదు | 10,000 |
| చెల్లింపు బిల్లులు | 17,000 | ఋణగ్రస్తులు | 30,000 |
| సాధారణ నిధి ఖాతా | 18,000 | సరుకు | 35,000 |
| మూలధనాలు | | యంత్రాలు | 50,000 |
| వెంకట్ | 40,000 | భూమి | 25,000 |
| సాయి | 30,000 | | |
| చందు | 20,000 | | |
| | 1,50,000 | | 1,50,000 |

పై తేదీనాడు చందు సంస్థనుంచి కింది షరతులకు లోబడి విరమించుకొన్నాడు.

a) సరుకు, యంత్రాలపై 10% తరుగుదల కట్టాలి.

b) ఋణగ్రస్తులపై 5% రానిబాకీలపై ఏర్పాటు చేయండి.

c) భూమి విలువను 35,000 గా లెక్కించారు.

d) సంస్థ గుడ్‌విల్‌ను 60,000 లుగా నిర్ణయించారు.

చిట్టా పద్దులు రాసి అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారుచేసి వెంకట్, సాయిల నూతన ఆస్తి-అప్పుల పట్టీని చూపండి.

* * * * *

అధ్యాయం **5**

# కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ లక్షణాలు

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్**

జ. సంస్థలు తమ ఆర్థిక సమాచారాన్ని నమోదు చేయడానికి రూపొందించిన సాఫ్ట్‌వేర్ ద్వారా కంప్యూటర్‌లో ఖాతాల నిర్వహణ చేయడాన్ని కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ అంటారు.

**2. వ్యాప్తిని**

జ. కంపెనీల పరిమాణం మరియు శైలితో సంబంధం లేకుండా ప్రస్తుత మరియు భవిష్యత్తు అవసరాలను తీర్చడానికి, లావాదేవీలను నమోదుచేసే సౌలభ్యం కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ విధానానికి ఉంది.

**3. ఆధిపత్యం**

జ. కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ ఎక్కువ మొత్తంలో లావాదేవీలను ఎక్కువ తిరిగి పొందగల సామర్థ్యంతో నిల్వ చేయగలదు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ లక్షణాలను తెలపండి.**

జ. **కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ లక్షణాలు**

1. **ఖచ్చితత్వం మరియు వేగవంతం :** వినియోగదారుల కోసం అనుకూలీకరించిన టెంప్లేట్‌లను కలిగివుంటుంది. ఇవి వేగంగా మరియు ఖచ్చితమైన డేటాఎంట్రీని అనుమతిస్తాయి.
2. **వినియోగదారు ఉచిత అనుభవాన్ని మెరుగుపరుస్తుంది :** వివిధ మార్గాల ద్వారా డేటాను ఎంటర్ చెయ్యడానికి కంపెనీని అనుమతిస్తుంది. దీనిద్వారా ఉద్యోగులు పనిలో ఆనందాన్ని పొందుతారు.
3. **తక్షణమే నివేదించడం :** అధిక వేగం మరియు ఖచ్చితత్వం కారణంగా ఇది తక్కువ సమయంలో నాణ్యమైన నివేదికలను రూపొందించగలదు.
4. **త్వరితగతిన నిర్ణయం తీసుకోవడం :** సముచితమైన కాలములో సమగ్ర నిర్వహణ సమాచార వ్యవస్థ (MIS) ద్వారా నివేదికలను తయారుచేస్తుంది. తక్షణమే సమాచారానికి ప్రాప్యతను నిర్ధారిస్తుంది.

5. **విశ్వసనీయత :** ఈ విధానం నివేదికలను స్థిరత్వం మరియు ఖచ్చితత్వంతో రూపొందిస్తుంది. లోపాలను కనిష్ఠీకరించడం వ్యవస్థను మరింత నమ్మదగినదిగా చేస్తుంది.
6. **వ్యాప్తిని :** కంపెనీల పరిమాణం మరియు శైలితో సంబంధం లేకుండా ప్రస్తుత మరియు భవిష్యత్తు అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది.
7. **భద్రత :** సంప్రదాయ అకౌంటింగ్ విధానంతో పోలిస్తే కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ విధానం సురక్షితమైన డేటా మరియు సమాచారాన్ని గోప్యంగా ఉంచుతుంది.
8. **సాధారణ మరియు ఏకీకృత :** ఈ విధానం అన్ని వ్యాపార కార్యకలాపాలను స్వయంచాలన చేయడం ద్వారా మరియు సమగ్రపరచడం ద్వారా అన్ని వ్యాపార కార్యకలాపాలను సంబంధించిన అమ్మకాలు, కొనుగోలు ఫైనాన్స్ మొదలైనవన్నీ ఏకీకృతం చేయవచ్చు.
9. **ఆధిపత్యం :** కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ ఎక్కువ మొత్తంలో లావాదేవీలను ఎక్కువ తిరిగిపొందగల సామర్థ్యంతో నిల్వ చేయగలదు.
10. **మొత్తం దృశ్యమానత :** కంపెనీ రోజువారీ వ్యాపార కార్యకలాపాలకు ఎక్కువ దృశ్యమానతను కలిగివుంటుంది. మరియు ముఖ్యమైన సమాచారానికి ప్రాప్యత కలిగివుంటుంది.

**2. కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ ఏవైనా ఐదు ప్రయోజనాలను తెలపండి.**

జ. **కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ ప్రయోజనాలు**

1. **ఖచ్చితత్వం :** కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ విధానంలో లోపం సంభవించే అవకాసం తొలగించబడుతుంది. అకౌంటింగ్ నివేదికలను తయారుచేయడంలో తదుపరి అన్ని ప్రక్రియల కోసం ప్రాథమిక అకౌంటింగ్ సమాచారం ఒకేసారి నమోదు చేయబడుతుంది.
2. **స్వయంచాలకం :** ఈ విధానంలో స్వయంచాలకంగా తయారుచేయబడిన అకౌంటింగ్ నివేదికలు ప్రామాణిక, వినియోగదారులు నిర్వచించిన ఆకృతిని కలిగివుంటాయి.
3. **అందుబాటులో సమాచారం :** అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించడం ద్వారా వివిధ వ్యక్తులు కార్యాలయం వెలుపల అకౌంటింగ్ సమాచారాన్ని సురక్షితంగా పొందడం చాలా సులభం.
4. **సామర్థ్యం :** కంప్యూటర్ ఆధారిత అకౌంటింగ్ విధానం నిర్ణయాలను, ఉపయోగకరమైన సమాచారాన్ని మరియు నివేదికలను రూపొందించడంలో తన సామర్థ్యాన్ని తెలియపరుస్తుంది.
5. **ఉద్యోగులకు ప్రేరణ :** పనిచేసే సిబ్బందికి కంప్యూటర్ నిర్వహణకు సంబంధించిన ప్రత్యేక శిక్షణ అవసరం, ఇది వారికి మరింత విలువనిస్తుంది. ఉద్యోగులలో ఆసక్తిని పెంపొందించడానికి వారిని ప్రేరేపిస్తుంది.
6. **స్పష్టత :** కంప్యూటర్ మానిటర్‌లో ప్రదర్శించబడే సమాచారం స్పష్టంగా ఉంటుంది. అక్షరాలు, వర్ణమాలలు, సంఖ్యలు, ఆల్ఫాన్యూమరికల్ మొదలైనవి ప్రామాణిక ఫాంట్‌లను ఉపయోగించి వ్రాయబడుతుంది.
7. **నిర్వహణ సమాచార వ్యవస్థ నివేదికలు :** నిర్వహణ సమాచార నివేదికలను త్వరితగతిన తయారుచేయడాన్ని సులభతరం చేస్తుంది.
8. **నాణ్యమైన నివేదికలు :** కంప్యూటర్ అకౌంటింగ్ విధానం సమాచార నిర్వహణ యొక్క అంతర్నిర్మిత తనిఖీలు మరియు నిజమైన అకౌంటింగ్ నివేదికల తయారీని సులభతరం చేస్తాయి.

9. **విశ్వసనీయత :** పునరావృత కార్యకలాపాలను నిర్వహించడానికి అనుకూలంగా ఉంటుంది. అవి అలసట, విసుగు లేదా రోగనిరోధక శక్తిని కలిగివుంటాయి. కంప్యూటర్లు మనుషులతో పోలిస్తే చాలా నమ్మదగినవి.

10. **వ్యాప్తిని :** కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ విధానంలో అదనపు ఓచర్‌లను నిల్వచేయడానికి అదనపు లావాదేవీలను ప్రాసెస్ చేయడానికి అదనపు మానవశక్తి, అదనపు ఖర్చు చాలా తక్కువ. కంప్యూటరీకరించిన అకౌంటింగ్ విధానం వ్యాప్తిని కల్గివుంటుంది.

11. **ఒకే వినియోగదారు / చాలామంది వినియోగదారులు :** కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్‌ను ఒకే వినియోగదారుడు లేదా బహుళ వినియోగదారులు ఉపయోగించవచ్చు.

12. **వేగం :** ఈ విధానం ఉపయోగించడం ద్వారా అకౌంటింగ్ సమాచారం వేగంగా అనుక్రమము చేయబడుతుంది. మానవులకన్నా చాలా తక్కువ సమయాన్ని తీసుకుంటాయి.

13. **నిల్వ మరియు తిరిగిపొందడం :** అకౌంటింగ్ సమాచారం హార్డ్ డిస్క్‌లు, సిడి రామ్‌లు, ఫ్లాపీలు, పెన్‌డ్రైవ్‌లలో నిల్వ చేయబడుతుంది. సమాచారాన్ని వేగంగా మరియు ఖచ్చితంగా తిరిగి పొందడానికి ఈ విధానం అనుమతిస్తుంది.

14. **తాజా సమాచారం :** ఎంటర్ చేసి నిల్వ చేసినప్పుడు కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ విధానంలోని అకౌంటింగ్ రికార్డులు స్వయంచాలకంగా నవీకరించబడతాయి.

15. **వినియోగ మార్గము :** స్వయంచాలక అకౌంటింగ్ విధానాలు కంప్యూటర్ల నెట్‌వర్క్ ద్వారా అనుసంధానించబడి, రియల్ టైమ్ ప్రాతిపదికన ఒకే సమయంలో వివిధ వినియోగదారులకు సమాచార లభ్యతను సులభతరం చేస్తాయి.

16. **దృశ్యత :** కంప్యూటర్‌ను ఉపయోగించి ఖాతాలను చూడటం వినియోగదారులకు వివిధ ఫార్మాట్లలో సమాచారాన్ని వీక్షించే ఎంపికను సద్వినియోగం చేసుకోవడానికి అనుమతిస్తుంది.

❊ ❊ ❊ ❊ ❊